సాయుధ దళాల సేవలు నిరుపమానం

కలెక్టర్ సూర్యకుమారి- విరివిగా విరాళాలు ఇవ్వాలని పిలుపు

విరాళం అందజేస్తున్న కలెక్టర్ సూర్యకుమారి

విశాలాంధ్ర-విజయనగరం: సాయుధ దళాలు దేశానికి అందిస్తున్న సేవలు నిరుపమానమని, జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి కొనియాడారు. వారి త్యాగాలు అమోఘమని పేర్కొన్నారు. సాయుధ దళాల పతాక దినోత్సవం కలెక్టరేట్ ఆడిటోరియంలో బుధవారం ఘనంగా జరిగింది. కలెక్టర్‌కు పతాక నిధి ఫ్లాగ్‌ను జిల్లా సైనిక సంక్షేమాధికారి మజ్జి కృష్ణారావు అందజేశారు. ముఖ్య అతిథి కలెక్టర్ సూర్యకుమారి మాట్లాడుతూ సాయుధ దళాలు ప్రాణాలు సైతం లెక్క చేయకుండా, అనుక్షణం పహారా కాస్తూ, దేశాన్ని రక్షిస్తున్నాయన్నారు. వారి త్యాగాల ఫలితంగానే, మనమంతా దేశంలో ప్రశాంతంగా ఉండగలుగుతున్నామని చెప్పారు. సాహసోపేత వీరజవాన్లకు వందనం సమర్పించేందుకు, వారి కుటుంబాలకు చేయూతనిచ్చేందుకు సాయుధ దళాల పతాక దినోత్సవాన్ని జరుపుకుం టున్నామని చెప్పారు. ఈ సందర్భంగా, పెద్ద ఎత్తున విరాళాలు ఇచ్చి, వారి త్యాగాలను గౌరవించాలని పిలుపు నిచ్చారు. దేశరక్షణలో అమరులైన వీరుల త్యాగాలను స్మరించుకుంటూ, గోడపత్రికలను కలెక్టర్ విడుదల చేశారు. జిల్లా సైనిక సంక్షేమాధికారి మజ్జి కృష్ణారావు మాట్లాడుతూ, పతాక దినోత్సవ నిధికి ఇచ్చే విరాళాలకు ఆదాయపు పన్ను మినహాయింపు ఉందని తెలిపారు. సైనికుల సంక్షేమానికి పెద్ద ఎత్తున విరా ళాలను అందించాలని కోరారు. జిల్లా సైనిక సంక్షేమాధికారి, విజయనగరం ఎస్‌బిఐ ఖాతా నెంబరు 52065221666, ఐఎఫ్‌ఎస్‌సి కోడ్ ఎస్‌బిఐఎన్ 0020931 కు గానీ, లేదా డైరెక్టర్, సైనిక్ వెల్ఫేర్, విజయవాడ పేరుమీద చెక్కు లేదా డ్రాఫ్ట్ ద్వారా కూడా తమకు విరాళాలను అందజేయవచ్చని సూచించారు. కార్యక్రమంలో డిఆర్‌ఓ ఎం.గణపతిరావు, మున్సిపల్ కమిషనర్ ఆర్.శ్రీరాములనాయుడు, సహాయ కమిషనర్ ప్రసాదరావు, కెప్టెన్ ఎం.సత్యవేణి, కెప్టెన్ ఎ.కల్యాణ్ ఆహెూక్, లెఫ్టినెంట్ వి సన్యాసినాయుడు, తదితర్లు పాల్గొన్నారు.

ఏ.పి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ 4వ రాష్ట్ర మహాసభల్లో పాల్గొన్న జిల్లా ప్రతినిధులు

ర్యాలీలో పాల్గొన్న జిల్లా ప్రతినిధులు

విశాలాంధ్ర-విజయనగరం రూరల్: ఒంగోలులో జరుగుతున్న ఏ.పి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర 4వ మహాసభలకి విజయనగరం నుంచి యూనియన్ ప్రతినిధులు, సభ్యులు హాజరయ్యారు. యూనియన్ రాష్ర్ట ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సుబ్బరాయుడు తో కలిసి విజయనగరం జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ పొడుగు రామకృష్ణ , జిల్లా కోశాధికారి కామ్రేడ్ ఆర్. సౌరి ర్యాలీలో పాల్గొన్నారు. రాష్ట్ర మహా సభలకు హాజరైన వారికి ఎఐటియుసి జిల్లా సమితి తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేస్తున్నామని ఎఐటియుసి జిల్లా అధ్యక్షుడు ఎస్. రంగరాజు, ప్రధాన కార్యదర్శి బుగత అశోక్ తెలియజేశారు. మహాసభల తరువాత జరగబోయే ప్రతినిధుల సభలో మున్సిపల్ కార్మికుల సమస్యలు, క్లాప్ డ్రైవర్లు సమస్యలు, ట్రాక్టర్ డ్రైవర్లు సమస్యలు పరిష్కారానికి అవసరమైన పోరాట కార్యచరణ రూపొందించుకోవడం జరుగుతుందని అశోక్ ఈ సందర్భంగా తెలిపారు. కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని, కాంట్రాక్టు, ఔట్సోరింగ్ కార్మికులని పర్మినెంట్ చేయాలి, పి.ఎఫ్, ఇ.ఎస్.ఐ, పెన్షన్ సదుపాయం కల్పించాలని, చనిపోయిన, రిటైరైన కార్మికుల స్థానాల్లో వారి పిల్లలకి ఉద్యోగాలు ఇవ్వాలని, జాబ్ కార్డులు ఇవ్వాలని, వెహికల్ మరమ్మతులు బాధ్యత పూర్తిగా కాంట్రాక్టరే భరించాలని మొదలైన డిమాండ్లతో జరుగుతున్న మహాసభలు చాలా ప్రాధాన్యత సంతరించుకున్నాయని పేర్కొన్నారు. మహాసభల్లో మున్సిపల్ కార్మికులు, క్లాప్ వెహికల్, ట్రాక్టర్ డ్రైవర్లు పాల్గొన్నారు.

నో పార్కింగ్ చోట వాహనాలు పార్కింగ్ చేయరాదు

విశాలాంధ్ర-చీపురుపల్లి : పట్టణ పరిధిలో ట్రాఫిక్ నియంత్రణ లో భాగంగా నోపార్కింగ్ ప్రాంతాల్లో వాహనాలను పార్కింగ్ చేసి జరిమానాలకు గురికావొద్దని చీపురుపల్లి ఎస్ఐ ఎ.సన్యాసినాయుడు పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం ఆయన మాట్లాడుతూ.. పట్టణంలో పలు రద్దీ ప్రదేశాలను గుర్తించి అనగా వంశీ విష్ణు థియేటర్ జంక్షన్, ఎంపీడీఓ ఆఫీస్ లైన్, ఆర్టీసీ కాంప్లెక్స్ ఔట్ గేట్, త్రీ రోడ్ జంక్షన్ ఆర్చ్ క్రాస, సంతాన లక్ష్మీ గుడి పక్కన గల లావేరు రోడ్డు, బాయ్స్ స్కూల్ జంక్షన్ ల వద్ద హెచ్చరికబోర్డులు పెట్టించామని చీపురుపల్లి ట్రాఫిక్ పోలీసులు చీపురుపల్లి పోలీస్ వారి ద్వారా నో పార్కింగ్ మెసేజ్‌తో కూడిన ఐరన్ హెచ్చరిక బోర్డ్‌లను ఏర్పాటు చేసి పెట్టించామన్నారు. చట్టాన్ని ఉల్లంఘించిన వారు ఫైన్స్ ను విధించబడునని ఈ సందర్భంగా బోర్డులు పెట్టినట్టు తెలిపారు. సదరు సమాచారాన్ని ముందుగా తెలియజేస్తున్నామని,ఈ విషయాన్ని వాహనదారులు గమనించగలరు.

అలమండలో దాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర-జామి: మండలంలోని అలమండ గ్రామంలో బుధవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జడ్పిటిసి గొర్లె సరయు చేతుల మీదుగా ప్రారంభించారు. వెలుగు ఆధ్వర్యంలో నిర్వహించే ఈ ధాన్యం కొనుగోలు కేంద్రము లో ఈ ఏడాది ధాన్యం సేకరణ జరుగుతుందని ఆమె తెలిపారు. కొనుగోలు కేంద్రాన్ని పూర్తిగా ప్రభుత్వమే నిర్వహిస్తోందని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూస్తూ ఉందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు కే సూరిబాబు రాజు ,గ్రామ సర్పంచ్ కోట పాపమ్మ, ఉప సర్పంచ్ లగుడుదేముడు, వ్యవసాయ అధికారి పి కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కలిసికట్టుగా పనిచేస్తే విజయం తథ్యం...

విశాలాంధ్ర-రేగిడి: ఎన్నికలు సమీపిస్తున్నాయి మనమంతా కలిసికట్టుగా పనిచేసే సమయం ఆసన్నమైనది మిత్రమా అంటూ వంగర, సంత కవిటి మండలాల టిడిపి నాయకులు కిమిడి రామకృష్ణ నాయుడుతో అన్నారు. బుధవారం రేగిడి గ్రామంలో కిమిడి రామకృష్ణ నాయుడు నివాసంలో పైల వెంకటరమణ, బెజ్జపురపు త్రినాధులు, కేశవ నాయుడు తోపాటు పలువురు టిడిపి నాయకులు అతనుతో సమావేశమయ్యారు. ముందుగా రాజాం నియోజకవర్గంలో టీడీపీ స్థితి గతులపై వివరించి, నియోజకవర్గంతో పాటు మండలంలోని పలు గ్రామాలలో టిడిపికి ఆదరణ పెరుగుతుందని, వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ విజయం తధ్యమని అన్నారు. అనంతరం రాజాం నియోజకవర్గం టికెట్ కేటాయింపులపై వారంతా చర్చించుకోవడం కోసమెరుపు.

ఉపాధ్యాయులకు వెంటనే జీతాలు చెల్లించాలి : ఏపీటీఎఫ్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ఉపాధ్యాయులకు వెంటనే జీతాలు చెల్లించాలని ఏపిటిఎఫ్(257) జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు షేక్ బుఖారిబాబు, పి.శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. బుధవారం వారు మాట్లాడుతూ ప్రతి నెల ఒకటో తేదీన జీతాలు చెల్లించాలని నిబంధన ఉన్నప్పటికీ ప్రస్తుతం జీతాల కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి రావడం బాధాకరం అన్నారు. ఉపాధ్యాయులు సర్దుబాట్లు కాకుండా అర్హులకు పదోన్నతులు కల్పించి బదిలీలను వెంటనే చేపట్టాలన్నారు. ప్రీ హైస్కూల్లో విద్యార్థుల సంఖ్యతో సంబంధం లేకుండా స్కూల్ అసిస్టెంట్లతో బోధన చేయించాలని, 90 మంది విద్యార్థులు ఉన్న పాఠశాలలో ముగ్గురు సెకండరీ గ్రేడ్ టీచర్లు బోధించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ప్రతినెల జీతాలు కోసం చూడకుండా ఒకటో తేదీన జీతాలు వచ్చేలా చర్యలు చేపట్టాలన్నారు.

వృద్ధ మహిళలకు సరుకులు పంపిణీ

విశాలాంధ్ర-కొత్తవలస: తుమ్మికాపల్లి గేటు వద్ద 34మంది ఒంటరి వృద్ధ మహిళలకు 12రకాల నిత్యావసర సరుకులు ఫర్ ద పీపుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు విశ్వనాధ్ తెలిపారు. గ్రామ అధ్యక్షుడు విరోతి కొండలరావు చే అందించినట్లు తెలిపారు. పి.హెచ్.సి. వైద్యులు గోపాలకృష్ణ, రాము, ట్రస్ట్ సభ్యుల సహాయ సహకారాలతో కార్యక్రమం నిర్వహిం చినట్లు తెలిపారు. పేదలను ఆదుకునేందుకు దాతలు ముందుకు రావాలని విజ్ఞప్తి చేసారు. దీనిలో ట్రస్ట్ కోశాధికారి విశ్వనాథ శ్రావణ్ కుమార్, జాయింట్ సెక్రటరీ రవి, సభ్యులుపాల్గొన్నారు.

అర్‌బీకేలో రైతుల పేర్లు నమోదు చేసుకోవాలి : తహశీల్దార్

విశాలాంధ్ర-వేపాడ : వ్యవసాయ రైతులు పండించిన దాన్యంను ప్రభుత్వ కోనుగోలు కేంద్రానికి అమ్మకం జరపాలనుకుంటే రైతు బరోసా కేంద్రంలో తమ పేర్లు నమోదు చేయించాలని తహశీల్దారు ఎస్.కృష్ణం రాజు సూచించారు. బుధవారం తన కార్యాలయంలో వి.ఆర్.ఓ లతో సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కోనుగోలు కేంద్రానికి దాన్యం అమ్మే రైతుల పేర్లను రైతు బరోసా కేంద్రంలో వ్యవసాయ శాఖ అసిస్టెంట్ ద్వారా అన్ లైన్ చేయించాలన్నారు. అలాగే మండలంలోని రామస్వామి పేటలో గల రైస్ మిల్లుకి ప్రభుత్వం కొనుగోలు చేసిన దాన్యంను సరఫరా చేయడం జరుగుతుందని 15వేల గోనె సంచులు కే.జిపూడి, రామస్వామిపేట, బొద్దాం, సొంపురం, రైతు బరోసా కేంద్రాలలో సిద్దంగా వున్నాయని రైతులు దాన్యం అమ్మకానికి సిద్దంగా వున్నట్లయితే గ్రామ వాలంటీర్లకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. అలాగే రైతుల ధాన్యం తరలించాక వారికి పైకం చెల్లించే వారకు అధికారులే బాద్యతవహించాల్సి వుందని వి.అర్.ఓ లకు సూచించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్ధార్ సన్యాసి నాయుడు రెవెన్యూ అదికారులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి కరాటే పోటీల్లో మెరిసిన శ్రీగౌరీ విద్యానికేతన్ విద్యార్థులు

విశాలాంధ్ర-శృంగవరపుకోట : జాతీయస్థాయి కరాటే పోటీల్లో రజత, కాంస్య పతకాలతో ఎస్.కోట మండలం, భవానీనగర్ గ్రామంలో గల శ్రీగౌరీ విద్యానికేతన్ విద్యార్థులు మెరిశారు. పాఠశాల ఆవరణలో జాతీయస్థాయి కరాటే పోటీల్లో బహుమతులు సాధించిన విద్యార్థులకు బుధవారం అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కోచ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ నెల 2 నుండి 5వ తేదీ వరకు ఢిల్లీలో జరిగిన జాతీయస్థాయి కరాటే పోటీలలో విద్యార్థులు ఎం.తరుణ్. జే.జగదీష్, పి.పావని, పి.మానసకతా, కుముటి పాల్గొని తమ తమ విభాగాలలో రజత, కాంస్య పతకాలను సాధించారని వెల్లడించారు. జాతీయ స్థాయిలో పతకాలను సాధించిన విద్యార్థులు, కోచ్ వి.శ్రీనివాసరావును ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వి.సుందర రామ్, ప్రధాన కార్యదర్శి ఎం.జనార్ధన్, ఎం.సత్యనారా యణ, హెచ్ఎ వెంకటరాము, ఉపాద్యాయులు అభినందించారు.

చిన్న పిల్లల సార్వత్రిక టీకా కార్యక్రమం

విశాలాంధ్ర-గరుగుబిల్లి : మండలంలో సంతోషపురం, నాగూరు గ్రామాల్లో బుధవారం చిన్న పిల్లలకు, గర్భిణీలకు నిర్వహించిన సార్వత్రిక టీకా కార్యక్రమాన్ని జిల్లా ఇమ్యునైజేషన్ అదికారి (డిఐఒ) డాక్టర్ టి. జగన్మోహనరావు పర్యవేక్షించారు. వ్యాక్సిన్, నమోదు కార్డులను పరిశీలించారు. టీకా సమయ తేదీలను స్పష్టంగా కుటుంబ సభ్యులకు తెలియ పర్చాలని సూచించారు. ఎప్పటికప్పుడు ఆర్.సి.హెచ్ పోర్టల్ ఆన్లైన్ నమోదు చేయాలని తద్వారా టీకా కార్యక్రమాన్ని మరింత నిశితంగా పరిశీలించవచ్చన్నారు. చిన్నపిల్లల్లో శ్వాసకోశ వ్యాధులకు సంబందించి 5.సం. లోపు పిల్లలకు త్వరితగిన ఆరోగ్య సర్వే చేయాలని, ఆవివరాలను సాన్స్ (ఎస్ఎఎన్ఎస్) యాప్ లో నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ సన్యాసమ్మ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

చెరుకుపల్లి లో 'ఇదేమి కర్మ మన రాష్ట్రానికి'

విశాలాంధ్ర-భోగాపురం: నెల్లిమర్ల నియోజకవర్గ ఇన్చార్జి పతివాడ నారాయణ స్వామి నాయుడు సూచనల మేరకు బుధవారం ఇదేం కర్మ-మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని భోగాపురం మండలంలోని చెరుకుపల్లి పంచాయతీ లో టిడిపి రాష్ట్ర కార్యదర్శి కర్రోతు బంగార్రాజు, మండల పార్టీ అధ్యక్షులు కర్రోతు సత్యనారాయణ ఆధ్వర్యంలో చేపట్టారు. గ్రామంలోని ప్రతి ఇంటికి తిరిగి వైసీపీ చేస్తున్న అవినీతిని, ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న పరిస్థితులను ప్రజలకు వివరించారు. బంగార్రాజు మాట్లాడుతూ వైఎస్ జగన్ ఈ రాష్ట్రాన్ని అప్పుల ఆంధ్రప్రదేశ్ గా మార్చారని ఆగ్రహం వ్యక్తం చేసారు. ఈ ప్రజాదారణ చూస్తుంటే రానున్న ఎన్నికల్లో టీడీపీ అధికారంలో రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో భోగాపురం క్లస్టర్ ఇంఛార్జిలు దాసరి అప్పలస్వామి, భోగాపురం మండల సీనియర్ నాయకులు నీలపు అప్పలరామిరెడ్డి, కోరాడ తాతారావు, భోగాపురం మండల తెలుగు యువత అధ్యక్షులు సరగడ తోగలు రెడ్డి, భోగాపురం రైతు సంఘం అధ్యక్షులు రిసు రమణ, చెరుకుపల్లి టిడిపి పార్టీ అధ్యక్షులు తుపాకుల గురుమూర్తి రెడ్డి,యూనిట్ ఇంఛార్జిలు రౌతు రామకృష్ణ, పాలపర్తి లక్ష్మణ్, ముంజేరు టిడిపి యువ నాయకులు పిడుగు చందు, ద్వారపూడి మధు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పూసపాటిరేగ: నెల్లిమర్ల నియోజకవర్గం ఇన్‌ఛార్జి పతివాడ నారాయణ స్వామి నాయుడు ఆద్వర్యంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కనిమెళ్ళ గ్రామంలో నిర్వహించారు. కార్యక్రమం లో టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి మహంతి చిన్నం నాయుడు మండల పార్టీ అధ్యక్షుడు మహంతి శంకర్రావు మాజీ జిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడు పతివాడ అప్పలనాయుడు,స్థానిక సర్పంచ్ రౌతు స్వామినాయుడు, కనిమెల్ల మాజీ ఎంపీటీసీ దూరగాసి సూర్యారావు, రెల్లివలస టీడీపీనాయకులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు జరజాపుపేట ఉద్యోగి

విశాలాంధ్ర-నెల్లిమర్ల : హిమాచల్ ప్రదేశ్‌లో రాష్ట్రం సిమ్లాలో నిర్వహించనున్న జాతీయస్థాయి సివిల్ సర్వీస్ ఉద్యోగుల కబడ్డీ ఛాంపియన్ షిప్ పోటీలకు ఏపీ జట్టుకు జరజాపుపేటకు చెందిన కాళ్ల శంకరరావు ప్రాతినిధ్యం వహించనున్నారు. ఇటీవల విజయవాడలో నిర్వహించిన రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలో శంకరరావు చక్కని ప్రతిభ కనబర్చినందుకు రాష్ట్ర జట్టుకు ఎంపిక చేశారు. శంకరరావు దత్తిరాజేరు మండలం గడసాం సచివాలయంలో సంక్షేమ, విద్యాసహాయకులుగా పని చేస్తున్నారు. శంకరరావు జాతీయ పోటీలకు ఎంపిక కావడం పట్ల విశ్రాంత పీడీ బొమ్మన రామారావు, వైస్ చైర్మన్ సముద్రపు రామారావు అభినందనలు తెలిపారు.

వెలగవలసలో క్షయ వ్యాధిగ్రస్తులకు పోషకాహారం

విశాలాంధ్ర-తెర్లాం: మండలం వెలగవలస గ్రామం లో బుదవారం క్షయ వ్యాధిగ్రస్తులకు పోషకాహారం పంపిణీ చేశారు.మంచి పోషకాహారం తీసుకోవడం వల్ల సంపూర్ణ ఆరోగ్యాన్ని పెంపొదించుకోవచ్చని వెలగవలస సర్పంచ్ చెపేన పాల్గొనరావు అన్నారు. సర్పంచ్ చే టి.బి.పేషెంట్ చేపేన పాప కి పౌష్టికాహారం వస్తువులు ఇచ్చారు. వెలగవలస సి హెచ్ ఓ కర్రి.అలేఖ్య ఆశ,ఎం.లక్ష్మి మరియు పి.సరోజినీ తదితరులు పాల్గొన్నారు.

Roc.No.194/2019/E1, Dt. 07-12.2022

BOBBILI MUNICIPALITY
e.PROCUREMENT TENDER NOTICE

Sl. No.	Nit No.	No of works	Estimated cost
1.	383/2022-23/E1/7, dt.07.12.2022	10	Rs.47.10 lakhs

Bid Document Downloading Start Date : 08.12.2022 at 11.00 AM
Bid Document Downloading End Date : 17.12.2022 at 11.00 AM
Last Date & Time for receipt of Bids : 17.12.2022 at 03.00 PM
Technical Bid opening Date : 17.12.2022 at 04.00 PM
Note: Other details please read e.procurement market plan https://tender.apeprocurement.gov.in

Commissioner,
Bobbili Municipality.

మహిళలు చట్టాల పై అవగాహన పెంచుకోవాలి : ఐసిడిఎస్ పీడీ వరహాలు

విశాలాంధ్ర -పార్వతీపురం రూరల్ : మహిళలు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని ఐసిడిఎస్ జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ జి వరహాలు అన్నారు. గురువారం బలిజిపేట మండలం అరసాడ అంగన్వాడి కేంద్రంలో కిషోర్ బాలికలు మహిళలతో , మహిళల రక్షణ చట్టాల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పిడి వరహాలు మాట్లాడుతూ మహిళల రక్షణకు అనేక చట్టాలు ఉన్నాయని వాటిని తెలుసుకొని సమాజంలో రక్షణ పొందాలని అన్నారు. ఎవరికైనా ఎటువంటి ఇబ్బందులు కలిగిన పోలీసులను ఆశ్రయించి రక్షణ పొందవచ్చని తెలిపారు. రక్షణ చట్టాలపై అవగాహన లేక మహిళలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. పని ప్రదేశంలో మహిళలు లైంగిక వేధింపులకు గురవుతున్నారని మహిళ కోసం ప్రభుత్వం అనేక చట్టాలను చేసిందని వాటిని సద్వి్ని చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో సుగుణ కుమారి బంగారమ్మ రమాదేవి, అంగన్వాడి సిబ్బంది మహిళలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

యువత ఈ దేశానికి ఆదర్శంగా నిలవాలి : సీఐ

విశాలాంధ్ర-సాలూరు టౌన్: మన ఆలోచనలే ఉన్నత శిఖరాలను అధిరోహించేలా చేస్తాయని సర్కిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్ శ్రీనివాసరావు పేర్కొన్నారు. సాలూరు పట్టణం మీకై.. మేము వెల్ఫేర్ శ్రీ గౌరమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దీప్తి హై స్కూల్ విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా, సి.ఐ.శ్రీనివాసరావు, పట్టణ ఎస్సై పాపారావు పాల్గొన్నారు. విద్యార్థి దశ నుంచి యువత అడుగు ముందుకు వెళుతుందని యువత ఆలోచించి ముందుకు వెళ్లాలని అన్నారు. విద్య,జ్ఞానాన్ని, సంస్కారాన్ని నేర్పుతూ ఈ సమాజంలో ఒక గుర్తింపునిస్తుందన్నారు. అమ్మాయిలు ఈ వ్యవస్థలో మెలగాలంటే ప్రతి ఒక్కరి దగ్గర ఆచి చూచి ఆలోచించి ధైర్యంతో అడుగు ముందుకు వేయాలని అన్నారు. అబ్బాయిలు కూడా మహిళలకు గౌరవిస్తూ ధైర్యం చెబుతూ వెన్నుదన్నుగా ఉండి వారికి రక్షణగా నిలబడాలి అని సూచించారు. ఆలోచనలు గొప్పగా ఉంటేనే మీరు అనుకున్న లక్ష్యాన్ని చేరగలుగుతారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు ఇప్పిలి దిలీప్ కుమార్, విశ్వనాథం, బి.వెంకటేష్, టి.సూర్య, స్కూల్ హెచ్ఎం నాగేశ్వరరావు,కాశి మాస్టారు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థుల కష్టాలపై స్పందించిన ఆర్టీసీ

విశాలాంధ్ర వార్తకు స్పందన



విశాలాంధ్ర-భామిని: విద్యార్థుల ప్రయాణం నిత్య సాహసం, ప్రమాద భరితమైనా తప్పని ప్రయాణం. అనే వార్త విశాలాంధ్ర దినపత్రిక లో సోమవారం ప్రచురితం పై మన్యం పాలకొండ అర్.టి.సి అధికారులు స్పందించి స్టూడెంట్ కష్టాలపై బుధవారం డిపిటి. ఓసుధాకర్, మేనేజర్ వెంకటేశ్వరరావు లు నేరుగా పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు ప్రత్యేక బస్సు, నిరుపయోగంలో ఉన్న ఆర్టీసీ సముదాయం వినియోగంలోకి తీసుకొచ్చేందుకు ఉమ్మడి జిల్లా అర్.టి.సి ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి, ప్రతిపాదనలు సిద్ధం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

జిల్లా విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ ఏర్పాటు

కలెక్టర్ నిశాంత్ కుమార్

విశాలాంధ్ర-పార్వతీపురం/బెలగాం : అంటరానితనం, షెడ్యూలు కులాలు, జాతుల వారిపై దాడులను నివారించుటకు జిల్లా విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ సమర్థవంతంగా పనిచేయాలని కలెక్టరు నిశాంత్ కుమార్ తెలిపారు. బుధవారం కలెక్టరు కార్యాలయ సమావేశమందిరంలో జిల్లా కలెక్టరు అధ్యక్షతన జిల్లా విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టరు నిశాంత్‌కుమార్ మాట్లాడుతూ అంటరానితనం, అత్యాచారం, దాడులకు గురై బాధితులకు సత్వర న్యాయం, పరిహారం అందించాలన్నారు. జిల్లాలో నూతనంగా ఏర్పాటుచేసిన కమిటీ సభ్యులు సేవాభావంతో పనిచేయాలని తెలిపారు. కేసులు నమోదులో జాప్యం ఉండకూడదని, కేసు నమోదుకు అవసరమైన ధృవపత్రాలు వెంటనే భాదితులకు అందించాలని అధికారులను ఆదేశించారు. కేసుచార్జిషీటు ఉన్నతాధికారులకు వెంటనే పంపించాలన్నారు. డివిజినల్ స్థాయి సమావేశాలు నిర్వహించి కేసులపై సమీక్ష నిర్వహించాలన్నారు. భాధితులకు అత్యదిక పరిహారం అందించాలని, రెండు లేక అంతకంటే ఎక్కువ సెక్షన్ల ప్రకారం పరిహారం అందే అవకాశం ఉంటే అందించాలని తెలిపారు. సరైన సెక్షన్ల ప్రకారం కేసునమోదు చేయాలన్నారు. అదనపు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు డా. ఒ. దిలీప్ కిరణ్ మాట్లాడుతూ జిల్లాలో నమోదైన కేసులపై త్వరితగతిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. చార్జిషీటు కాపీలను కలెక్టరు కార్యాలయానికి, సంబందిత అదికారులకు వెంటనే పంపించాలని తెలిపారు. జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి మహమ్మద్ గయాజుద్దీన్ మాట్లాడుతూ జి.ఒ. 99 ప్రకారం జిల్లాలో కలెక్టరు అధ్యక్షత జిల్లా విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలో 24కేసులు నమోదయ్యాయని, పదహారు కేసులు విచారణ దశలోను, రెండు కేసులు కోర్టులో ట్రైల్ దశలో ఉన్నాయని, ఆయా కేసులు సంబంధిత అదికారులకు విచారణ నిమిత్తం పంపించడం జరిగిందని తెలిపారు. సమావేశంలో సబ్ కలెక్టరు నూరుల్ కమర్, ఆర్. డి.ఒ. కె.హేమలత, జిల్లా రెవిన్యూ అధికారి జె. వెంకటరావు, సబ్ డివిజినల్ పోలీసు అదికారులు ఎ.సుబాష్, జి.వి.కృష్ణారావు, మురళీధర్, సివిల్ సప్లయి జిల్లా మేనేజరు ఎం. దేవుల నాయక్, జిల్లా పశు సంవర్ధక అధికారి ఎ. ఈశ్వరరావు, జిల్లా అగ్నిమాపకఅదికారి కె.శ్రీనుబాబు, కమిటీ సభ్యులు గునగంజి చంద్రయ్య, పిరపాక శ్రీనివాసరావు, మెయి లక్ష్మీకుమారి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

చెరువులను పరిరక్షించుకుందాం రండి

ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

విశాలాంధ్ర-బెలగాం: చెరువులను పరిరక్షించుకునేందుకు యువత, విద్యావంతులు, మేధావులు సామాజిక సేవాతత్పరులు ముందుకు రావాలని ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గవిరెడ్డి రఘు సత్య సింహ చక్రవర్తి అన్నారు. బుధవారం పార్వతీపురం మన్యం జిల్లా పర్యటనలో భాగంగా ఆయన పార్వతీపురం బెలగాంలోని నెల్లిచెరువును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్వీకులు మనకు ఇచ్చినటువంటి అపూర్వమైన కానుకలు చెరువులని, పర్యావరణ పరిరక్షణ, భూగర్భ జలాల సంరక్షణ, సాగునీరు, తాగునీరు తదితర వనరులను కల్పించే చెరువులను నేటి సమాజంలో కొంతమంది అత్యాశ పరులు కబ్జాలకు గురి చేస్తున్నారన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అటువంటి కబ్జాకి గురైన చెరువుల వలన భావితరాలకు నీరు దొరకని పరిస్థితి ఎదురవుతుందన్నారు. వర్షాలు కురవక కరువు కాటకాలు సంబంధించే దుర్భర పరిస్థితులు నెలకొంటాయన్నారు. పార్వతీపురం మన్యం జిల్లాలో సమితి ఏర్పాటుకు చర్యలు చేపట్టామన్నారు. పార్వతీపురం మన్యం జిల్లాలో పలుచెరువులు కబ్జాకు గురైనట్లు తమ దృష్టికి వచ్చిందని వాటిని రక్షించేందుకు తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మరిశర్ల కార్తీక్ నాయుడు, పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్షులు వంగల దాలినాయుడు, పార్వతీపురం నియోజకవర్గం కన్వీనర్ గేదెల రామారావు తదితరులు పాల్గొన్నారు.

గిరిజన ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయం కల్పిస్తాం : పిఓ నవ్య

విశాలాంధ్ర-సీతంపేట: ఐటిడిఏ పరిధిలో గిరిజనులు పండిస్తున్న అటవీ ఉత్పత్తులకు ఐటీడీఏ ద్వారా మార్కెటింగ్ సదుపాయం కల్పిస్తామని ఐటిడిఏ ప్రాజెక్టు నవ్య తెలిపార అటవి ఉత్పత్తులను జిసిసి కొనుగోలు చేసి వాటిని మార్కెట్ చేసే విధంగా కృషి చేయాలని సూచించారు. జీడి మార్కెటింగ్ చేసి జీడి ప్రాసీసింగ్ యూనిట్లు మంజూరు చేసి త్వరలో అందుబాటులోకి తీసుకురానున్నమని తెలియజేశారు. ఔషద మొక్కల కోసం మన్యం ప్రాంతంలో ప్రాజెక్టు తయారు చేయుటకు యాక్షన్ ప్లాన్ తయారు చేస్తున్నట్లు తెలిపారు, గిరిజనులకు డీకేటి పట్టాలు 1 బి, అడంగల్ వచ్చే విధంగా ఆన్ లైన్ చేయాలని తాసిల్దార్ కు సూచించినట్లు తెలియజేశారు, గిరిజన ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయం కల్పిస్తూ వాటికి ఐటిడిఏ లేబుల్ తో పాటు బార్కోడింగ్ ఉండే విదంగా చర్యలు చేపడతామని అన్నారు ఈ కార్యక్రమంలో డిహెచ్ఓ సత్యనారాయణరెడ్డి, జిసిసి డి ఎం సంధ్యారాణి, పిఏఓ హరికృష్ణ, వెలుగు ఏపీడి నారాయణరావు, ఎంపీడీవి గీతాంజలి, జిసిసి మేనేజర్ నరసింహులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఛేదించాలి

ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి విష్ణుచరణ్

విశాలాంధ్ర-పార్వతీపురం: విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఛేదించాలని పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సి. విష్ణు చరణ్ అన్నారు. జోగింపేట ప్రతిభా పాఠశాల (స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్) ను బుధవారం ఆయన సందర్శించి విద్యార్థుల ప్రమాణాలను పరిశీలించారు. విద్యా ప్రమాణాలు మెరుగ్గా ఉండాలని ఉద్బోధించారు. చదువు పట్ల ఏకాగ్రత ఉండాలని సూచించారు. ఏ అంశాల్లో వెనుకబడి ఉన్నామో గ్రహించి వాటిపై కొంత శ్రద్ధపెట్టాలని తద్వారా అందులో సంశయాలు తొలగుతాయని, అప్పటికి సంశయాలు ఉంటే ఉపాధ్యాయుల వద్ద నివృత్తి చేసుకోవాలని చెప్పారు. తరగతుల్లో అంశాల వారీగా కొంత వెనుక బడిన విద్యార్థులను ఉపాధ్యాయులు గుర్తించి తగు తర్ఫీదు ఇవ్వాలని పేర్కొన్నారు. తదుపరి కోర్సులు, ఇతర అవకాశాలు పట్ల విద్యార్థులకు మార్గదర్శకం చేయాలని సూచించారు. విద్యార్థుల విద్యా ప్రమాణాలు పట్ల దృష్టి సారిస్తూనే, మెనూ అమల్లో పక్కాగా ఉండాలని ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని అన్నారు.

పాపమ్మవలస ధాన్యం కొనుగోలు కేంద్రం తనిఖీ

సీతానగరం మండలం పాపమ్మవలస గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రాజెక్టు అధికారి తనిఖీ చేశారు. రైతులు మద్దతు ధరకు ధాన్యం విక్రయించాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రం నుండి రైస్ మిల్లులకు రవాణా చేసే ధాన్యానికి రవాణా చార్జీలు ఇవ్వడం జరుగుతుందని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రానికి తెచ్చే ధాన్యానికి గోనె సంచులు ధరలు కూడా చెల్లించడం జరుగుతుందని వివరించారు.

మధ్యాహ్న బోజనం పరిశీలించిన డిఈఓ

విశాలాంధ్ర-కురుపాం: పార్వతీపురం మన్యం జిల్లా డిఈఓ డివిఎస్ రమణ పాఠశాల మధ్యాహ్న బోజన పథకం నాణ్యత ప్రమాణాలను పరిశీలించారు. బుధవారం మేజర్ పంచాయతీ కురుపాం పరిదిలో పూతిక వలస మండల పరిషత్ పాఠశాల ను ఆయన సందర్శించారు. విద్యార్థులు తో మాట్లాడుతూ మధ్యాహ్నం బోజనం నాణ్యత అడిగి తెలుసుకున్నారు. విద్యా ప్రమాణాలు పరిశీలించారు. నూతన మెనూ అమలు పై ఉపాధ్యాయులు కు పలు సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో ఓపెన్ స్కూల్ జిల్లా కోఆర్డినేటర్ చొక్కా పు.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

ఇళ్ళ నిర్మాణ సామగ్రి అందాల్సిందే : కలెక్టర్

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: ఇళ్ల నిర్మాణానికి సామగ్రి లబ్దిదారులకు అందించాలని కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదేశించారు. కొమరాడలో నిర్మిస్తున్న జగనన్న ఇండ్ల నిర్మాణ పనులను కలెక్టర్ బుధవారం పరిశీలించి లబ్దిదారులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. అధికారులు ఎప్పటికప్పుడు సిమెంట్, ఇసుక, ఐరన్ తదితర మెటీరియల్స్ అందజేస్తున్నారని,బ్యాంకులతో మాట్లాడి రుణం ఇప్పించారని, కరెంట్ సమస్య కొంత ఉందని దాని వలన నీటిని దూర ప్రాంతాల నుండి తీసుకొని రావలసి వస్తుందని, నిర్మాణ పనులలో కొంచెం జాప్యం జరుగుతోందని లబ్దిదారులు వివరించారు. మహిళా సంఘాలకు బ్యాంకులు సకాలంలో రుణాలు అందజేయాలని, బాధ్యత మీదేనని అధికారులను ఆదేశించారు. ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకుని రావాలని, ప్రతి ఒక్కలబ్ది దారుడు గ్రౌండింగ్ చేసి డిసెంబర్ నెలాఖరుకు నిర్మాణం పూర్తి చేసి గృహప్రవేశం చేయాలని అధికారులకు, లబ్దిదారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గృహనిర్మాణ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి. రఘురాం, గృహ నిర్మాణ, మండల అధికారులు పాల్గొన్నారు.

లచ్చయ్యపేటలో ఇదేంఖర్మ-మనరాష్ట్రానికి కార్యక్రమం

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని లచ్చయ్యపేటగ్రామంలో ఇదేంఖర్మ -మన రాష్ట్రానికి కార్యక్రమంను టీడీపినియోజక వర్గఇంచార్జి బొబ్బిలి చిరంజీవులు ఆద్వ ర్యంలో బుధవారం నిర్వహించారు. గ్రామంలోని ఇంటింటికి వెళ్లి గతమూ దున్నర ఏళ్లలో వైఎస్సార్సీపీ అన్నివిధాలుగా వైఫల్యం చెందిందని తెలిపారు. నిరుద్యోగం, ఆడబిడ్డలకు భద్రత ఏది, బాదుడే బాదుడు, మద్యాంధ్ర ప్రదేశ్, ఊసేలేని అభివృద్ధి, కానరానిరోడ్లు, ఇసుక ఇక్కట్లు, ఏపీరాజదాని ఏది?, అనకొండలా అవినీతి, షాక్ కొట్టించే కరెంటుధరలు, గిట్టనిగిట్టుబాటుధరలు తదితర అంశాలపై ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. బిసిలకు అన్నివిధాలుగా అన్యాయం చేసిన వైఎస్సార్సీపీ ఇప్పుడు జయహెూ బిసి సదస్సు ఏర్పాటు విడ్డూరంగా ఉందన్నారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు గర్భాపు ఉదయభాను, మండల టిడిపి అధ్యక్షుడు కొల్లితిరుపతిరావు, ప్రధానకార్యదర్శి రౌతు వేణుగోపాలనాయుడు, నాయకులు గొట్టాపు వెంకట నాయుడు బోనుచంద్రమౌళి, వంజరాపుగుంపస్వామి, శ్రీరాములు నాయుడు,పైల నాగభూషణరావు, సాలా హరి, గరికయ్య, బుడితి శ్రీను, వెంకటనాయుడు, పెంట సత్యం నాయుడు, బొమ్మినాయని లక్ష్మణ, పెంట ఉమా,సింహాచలంనాయుడు, బొత్స వెంకటనాయుడు, తదితరులు పాల్గొన్నారు

దిశ యాప్‌పై డీఎస్పీ అవగాహన



విశాలాంధ్ర-పాలకొండ: మహిళల రక్షణ కోసం దిశ యాప్‌పై అవగాహన సదస్సు బుధవారం ఓ ప్రైవేటు కళ్యాణ మండపంలో పార్వతీపురం మన్యం జిల్లా దిశ డీఎస్పీ హర్షిత చంద్ర ఆద్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ మహిళలు రక్షణకు ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా దిశ యాప్‌ను ప్రవేశపెట్టిందని, ఈ యాప్‌ను ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. యాండ్రైడ్ మొబైల్స్ ఉన్న వారు ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. మహిళలపై నేరాలు జరగ కుండా నిరోధించాలని, పోక్సో చట్టంపై అవగాహన కలిగిఉండాలని, సూచించారు. మహిళల రక్షణ కోసం నిరం తరం పోలీసు వర్గాలు వ నిచేస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి. శివప్రసాద్, హెచ్‌సీ ప్రతాప్, క్రాంతికుమార్, మహిళా పోలీసులు, వాలంటీర్లు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు 'స్నేహ సంస్థ' రగ్గులు పంపిణీ

విశాలాంధ్ర-శృంగవరపుకోట: శృంగవరపు కోట మండలం, ధర్మవరం పంచాయతిలో పారిశుధ్య కార్మికులుగా పనిచేస్తున్న సిబ్బందికి స్నేహ స్వచ్ఛంద సంస్థ శీతాకాలం సందర్భంగా రగ్గులను బుధవారం పంపిణీ చేశారు. ఈ కార్యాక్రమాన్ని స్నేహా సంస్థ సభ్యులు వద్దిరాజు రామనారాయణరావు ఆర్థిక సౌజన్యంతో నిర్వహించారు. కార్యక్రమంలో స్నేహ సంస్థ కార్యదర్శి మంథా సుబ్బారావు, ధర్మవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యా యులు డాక్టర్ పొట్నూరు శ్రీరాములు, రాము పాల్గొన్నారు.

జనసేన పార్టీ మండల అధ్యక్షుడిగా సుంకరి అప్పారావు

విశాలాంధ్ర-వేపాడ: వేపాడ మండలం జనసేన పార్టీ మండల అధ్యక్షుడుగా సుంకరి అప్పారావు నియమితులయ్యారు. ఈ మేరకు మండల కేంద్రమైన వేపాడలో బుధవారం తనను కలిసిన విలేకరులతో ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కొణెదల పవన్ కళ్యాణ ఆశీస్సులుతో మండల పార్టీ అధ్యక్షుడుగా తనకు ఉత్తర్వులతో కూడిన నియామక పత్రం అందిందని తెలిపారు.అలాగే పార్టీని బలోపేతం చేసెందుకు ఈ నెల 11న ఆకుల సీతంపేట దగ్గర పార్టీ కార్యకర్తలతో ఆత్మీయ సమ్మేళనం సభ నిర్వహించడం జరుగుతుందని కావున మండలంలోని అన్ని గ్రామాలలోని జనసైనికులు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

అంతర్ విశ్వవిద్యాలయ ఆర్చరీ పోటీలకు డాక్టర్ వరలక్ష్మి వ్యాయామ కళాశాల విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర -శృంగవరపుకోట: పంజాబ్ లో ఈ నెల 23వ తేదీ నుండి జరగనున్న అంతర్ విశ్వ విద్యాలయాల ఆర్చరీ పోటీలలో ఆంధ్ర విశ్వవిద్యాలయం తరపున ఎస్.కోట మండలం, భవానీనగర్ గ్రామంలో గల డాక్టర్ వరలక్ష్మి వ్యాయామ కళాశాలకు చెందినటువంటి విద్యార్థులు ఎస్.సాంబశివరావు, ఐ.కృష్ణసాయి కిరణ్‌కుమార్ నాయుడు పాల్గొననున్నారు. ఏయూ ఆర్చరీ టీమునకు వీరిద్దరూ ఇటీవల జరిగిన పోటీల్లో మంచి ప్రతిభను కనబరిచి ఎంపిక అవ్వడం జరిగిందని డాక్టర్ వరలక్ష్మి వ్యాయామ కళాశాల ప్రిన్సిపాల్ భార్గవరామ్ తెలిపారు. అంతర్ విశ్వవిద్యాలయాల ఆర్చరీ పోటీలకు ఎంపికైన ఇద్దరు విద్యార్థులకు కళాశాల ఆవరణలో బుధవారం అభినందన సభ నిర్వ హించారు. ఎంపికైన విద్యార్థులను ఏయూ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎన్.విజయ్ మోహన్ రావు, డాక్టర్ వరలక్ష్మి వ్యాయామ కళాశాల వ్యవస్థాపకులు డాక్టర్ పొట్నూరు వరలక్ష్మి, పొట్నూరు రాజేంద్రప్రసాద్, తదితరులు అభినందనలు తెలిపారు.

నాడు-నేడు పనులు పరిశీలించిన ఎంపీడీఓ

విశాలాంధ్ర-వేపాడ: మండలంలోని సోం పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చేపట్టిన నాడు నేడు పనులను బుధవారం ఎంపీడీఓ సాయి కూర్మనాథ్ పట్నాయక్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పాఠశాలల అభివృద్ధికి చేపట్టే నాడు నేడు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని గుత్తేదారుకు సూచించారు. పనుల్లో నాణ్యత పాటించాలని ఆదేశించారు. నిర్మాణాలకు సంబంధించి ఏ విధమైన ఆరోపణలు వచ్చిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

బీసీల సమస్యలపై కలెక్టర్‌కు టీడిపి వినతి

విశాలాంధ్ర -విజయనగరం రూరల్: గతం లో బీసీలకు తమ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ , అభివృద్ధి పథకాలను ప్రస్తుత వైసీపి ప్రభుత్వం కూడా అమలు చేయాలనీ టీడిపి నేతలు కోళ్ళ లలితకుమారి, పతివాడ నారాయణస్వామి నాయుడు డిమాండ్ చేసారు. ఈ మేరకు కలెక్టర్ సూర్య కుమారికి వినతి పత్రం అందించారు. బీసీలకు న్యాయం చేయాలనీ కోరారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. తమ ప్రభుత్వం హయంలో బీసిల ఉన్నత విద్యకోసం అమలుచేసిన విదేశీ విద్యా నిధి పథకం ఎందుకు అమలు చేయడం లేదో సీఎం జగన్ సమాధానం చెప్పాలని టీడిపి నేత కోళ్ళ లలితకుమారి డిమాండ్ చేసారు. బీసీలు ఉన్నత విద్య అభ్యసించడం ఈ ప్రభుత్వానికి ఇష్టం లేదా అని ప్రశ్నించారు. బీసీలను 56 కార్పోరేషన్లుగా విడదీసిన జగన్ బీసిల ఆత్మీయ సమ్మేళనం పేరిట సభలు నిర్వహించి నిస్సిగ్గుగా వ్యవహరిస్తున్నారని పతివాడ నారాయణస్వామి నాయుడు ఆగ్రహం వ్యక్తం చేసారు. బీసిల ఆత్మగౌరవం దెబ్బతీసిన వైసీపి ప్రభుత్వంపై తిరుగుబాటుకు ప్రజలంతా కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న టీడిపి బీసి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

తెలుగు మహిళల ఆధ్వర్యంలో మాటామంతీ

విశాలాంధ్ర-దెంకాడ: నెల్లిమర్ల నియోజక వర్గం డెంకాడ గ్రామంలో జిల్లా మహిళ అధ్యక్షురాలు సువ్వాడ వనజాక్షి అధ్వర్యంలో బుధవారం మాటమంతి కార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గ ఇంచార్జి పతివాడ నారాయణ స్వామి నాయుడు సూచనలు మేరకు బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో ప్రభుత్వం మహిళలు పెన్షన్లు, రేషన్ కార్డ్ తొలిగింపు అంశలు పై తమ ఆవేదన వ్యక్తపరిచారు. అనేక సమస్యలు మీద వారి గోడును విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళ ప్రధాన కార్యదర్శి అనురాధ బేగం, నెల్లిమర్ల నియోజకవర్గ మహిళ అధ్యక్షురాలు చిల్ల పద్మ ,పార్లిమెంట్ మహిళ కార్యదర్శి లెంక హైమావతి ,మహిళ నాయకులు,డేంకాడ ఎంపీటీసీ కొరడా కుమారి, సుహాసిని అధిక సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఎమ్మెల్సీని కలిసిన కడగల రమణ

విశాలాంధ్ర-పాలకొండ: విజయవాడలో ఇందిరాగాంధీ స్టేడియంలో బుధవారం నిర్వహించిన బీసీ గర్జనలో ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్‌తో పాలకొండ మున్సిపల్ 16వ వార్డు కౌన్సిలర్ ప్రతినిధి కడగల వెంకటరమణ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బీసీ గర్జనకు హాజరైనట్లు తెలిపారు.

కుమరాం సచివాలయాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

విశాలాంధ్ర-జామి: మండలంలోని కుమరాం గ్రామంలోని సచివాలయాన్ని జిల్లా కలెక్టర్ సూర్యకుమారి బుధవారం సందర్శించారు. ముందుగా ఆమె ఎంఎల్సి ఓటర్లు జాబితాలను పరిశీలన చేసారు. ఈసందర్బంగా 16మంది ఓటర్లను వారి అర్హత పత్రాలతో సరిచూసి జాబితా తయారీ పట్ల సంతృప్తి వ్యక్తం చేసారు. అనంతరం సచివాలయానికి సంభందించిన ఉద్యోగుల సర్వీస్ రికార్డులను పరిశీలించారు. మండలంలోని రెవెన్యూకు సంభందించిన పలు విషయాలపై తహశీల్దార్ జి. హేమంత్ కుమార్‌తో మాట్లాడారు. ఈకార్యక్రమంలో ఎంపిడివో ఎం.సతీష్, వ్యవసాయాధికారి పి. కిరణ్‌కుమార్, గ్రామ సర్పంచ్ పిన్నింటి ఆదిలక్ష్మి, ఎంపిటిసి కంది నరసింగరావు తదితరులు పాల్గొన్నారు.

బీఎల్ఓలు ఇంటింటి సర్వే నిర్వహించాలి

- అర్హత ఉన్నవారందరికీ ఓటుహక్కు తప్పనిసరి
- కలెక్టర్ సూర్యకుమారి

విశాలాంధ్ర -విజయనగరం: బిఎల్ఓలు తప్పనిసరిగా ప్రతీ ఇంటికీ వెళ్లి సర్వే చేయాలని, అర్హత ఉన్నవారందరికీ ఓటుహక్కు కల్పించాలని కలెక్టర్ ఎ.సూర్య కుమారి ఆదేశించారు. ఒక్క ఇంటిని కూడా ఒదలడానికి వీల్లేదని, శతశాతం సర్వే జరగాలని స్పష్టం చేశారు. విజయనగరం కార్పొరేషన్ పరిధిలోని 219 మంది బూత్ లెవెల్ అధికారులకు, ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై కలెక్టరేట్ ఆడిటోరియంలో బుధవారం అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఓటర్ల జాబితాల సవరణకు మరో రెండు రోజులు మాత్రమే గడువు ఉందని, యుద్ధప్రాతిపధికన సర్వే నిర్వహించాలని సూచించారు. 17 ఏళ్లు నిండిన వారివద్ద నుంచి కూడా ఓటు కోసం దరఖాస్తు స్వీకరించాలని, వారికి 18 ఏళ్లు నిండిన వెంటనే ఓటుహక్కు కల్పించబడుతుందని చెప్పారు. మరణించిన వారు, వలస వెళ్లి పోయినవారి పేర్లను తొలగించి, ఖచ్చితమైన ఓటర్ల జాబితాలను తయారు చేయాలన్నారు. ఓటర్ల నమోదులో బిఎల్ఓలదే కీలక పాత్ర అని, పౌరులకు ఎంతో అత్యున్నతమైన ఓటుహక్కును కల్పించే అధికారం వారికే ఉందని అన్నారు. సర్వే చేసినప్పుడు ఆధార్ కార్డు తీసుకొని, ఓటుకు ఆధార్‌ను అనుసంధానం చేయాలని సూచించారు. బిఎల్ఓలు విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని, నిర్లక్ష్యాన్ని విడిచిపెట్టాలని అన్నారు. ముఖ్యంగా విద్యాసంస్థలు, హాస్టళ్లు, వర్కింగ్ ఉమెన్ హాస్టళ్లపై ప్రత్యేకంగా దృష్టిపెట్టి, ఆయా సంస్థల్లో ఉన్న ప్రతీఒక్కరి ఓటుహక్కు కల్పించాలని చెప్పారు. ఓటర్ రేషియో, జెండర్ రేషియోపై దృష్టి పెట్టాలన్నారు. ఎక్కడ ఉన్నవారికి అక్కడే ఓటుహక్కు కల్పించాలని కలెక్టర్ సూచించారు.
ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఎం.గణపతిరావు, మున్సిపల్ కమిషనర్ ఆర్.శ్రీరాములనాయుడు, సహాయ కమిషనర్ ప్రసాదరావు, తాశిల్దార్ బంగార్రాజు, ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

టీడీపీ తీర్థం పుచ్చుకున్న ముకుంద శ్రీను

మాజీ ఎమ్మెల్యే కె.ఎ.నాయుడు ఆధ్వర్యంలో పార్టీలోకి చేరిక

విశాలాంధ్ర-జామి: మండలంలోని అన్నంరాజుపేటకు చెందిన మాజీ వైసీపీ యువజన నాయకుడు ముకుంద శ్రీను తెలుగుదేశం తీర్థం పుచ్చుకున్నారు. మాజీ ఎమ్మెల్యే, గజపతినగరం నియోజకవర్గ ఇన్‌చార్జి డా. కె.ఎ.నాయుడు సమక్షంలో పార్టీ కండువా కప్పుకున్నారు. ఆయనతోపాటు గ్రామంలోని 100కుటుంబాలు, అతని అనుచరులు కూడా టీడీపీలోకి చేరారు. వైసీపీ పార్టీ ఆవిర్భావం నుంచి ఉన్న ముకుంద శ్రీనుకు తరువాత కాంగ్రెస్‌నుంచి మంత్రి బొత్సతోపాటు వైసీపీలోకి చేరిన వర్గ నేతలతో మొదటినుంచి వివాదం నడుస్తోంది. అదికాస్తా స్థానిక ఎన్నికలలో తీవ్ర రూపం దాల్చింది. అధిష్టాన పెద్దలు సైతం తనకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోకపోవడంతో ముకుంద శ్రీను వైసీపీ సభ్యత్వానికి రాజీనామి చేసారు. అనంతరం టీడీపీ మాజీ ఎమ్మెల్యేతో చర్చలు జరిపారు. ఈనేపధ్యంలో బుధవారం అన్నంరాజుపేటలో ఏర్పాటు చేసి ప్రత్యేక కార్యక్రమంలో ముకుంద శ్రీనును పార్టీలోకి చేర్చుకుంటున్నట్లుగా మాజీ ఎమ్మెల్యే ప్రకటించారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ పాలనకు చరమ గీతం పాడకపోతే రాష్ట్ర భవిష్యత్ అంధకారంలోకి వెళుతుందన్నారు. అక్రమాలకు,అవినీతికి వైసీపీనేతలు పెద్ద పెట వేస్తున్నారని, సంక్షేమ పథకాల మాటున భారీ మోసం చేస్తున్నారని ఆరోపించారు. ముకుంద శ్రీను రాకతో గ్రామంలోనే కాకుండా మండలంలోని పలు గ్రామాలలో టీడీపీకి బలం పెరిగిందని తెలిపారు. ఈకార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు పోలిపర్తి స్వామినాయుడు, ప్రధాన కార్యదర్శి దనియాల పైడిరాజుతోపాటు పలువురు నేతలు పాల్గొన్నారు. ముందుగా భీమసింగి సుగర్ ఫ్యాక్టరీ నుంచి బలరాంపురం, భీమసింగి మీదుగా అన్నంరాజుపేట వరకు భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు.

నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలి

- 13-16 తేదీల్లో అఖిల భారత మహాసభలు
- జయప్రదానికి ఎస్ఎఫ్ఐ పిలుపు

విశాలాంధ్ర-విజయనగరంటౌన్ : విద్యార్థి ఉద్యమ వేగుచుక్క ఎస్ఎఫ్ఐ అఖిల భారత మహాసభలు హైదరాబాద్,ఉస్మానియా యూనివర్సిటీలో జరుగుతున్నాయని, జయప్రదం చేయాలని స్థానిక ఎల్‌బీజీ భవన్ లో పత్రికా సమావేశం పెట్టడం జరిగింది.అనంతరం అఖిల భారత మహాసభల పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పి.రామ్మోహన్ రావు మాట్లాడుతూ విద్యారంగంలో వస్తున్న మార్పులపై నిరంతరం పోరాడుతున్న ఎస్ఎఫ్ఐ అఖిలభారత మహాసభలు తెలంగాణ గడ్డపై,ఉస్మానియా యూనివర్సిటీలో జరుగుతున్నాయని, ఈ మహాసభలో నేడు కేంద్ర ప్రభుత్వం విద్యారంగాన్ని నాశనం చేసే విధంగా నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకువస్తుందని, దానిలో భాగంగానే దేశ వ్యాప్తంగా ఉన్న యూనివర్సిటీల్లో బీజేపీ అనుబంధ ఆర్ఎస్ఎస్ భావజాల వైస్ చాన్సలర్ లని నియమించే ప్రయత్నం చేస్తున్నారని,యూనివర్సిటీ విద్యార్థుల్లో శాస్త్రీయ విద్యను దెబ్బతీసే విధంగా పాఠ్యపుస్తకాల్లో మతభావజాలం ఎక్కించే ప్రయత్నం చేస్తుందని దీన్ని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీగా తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అదే విధంగా పేద విద్యార్థులను విద్యకు దూరం చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓబీసీ 6,7,8 తరగతులకు ఇచ్చే ప్రీమెట్రిక్ స్కాలర్‌షిప్ ని రద్దు చేసిందని, దీనివలన నిరక్షరాస్యత పెరిగి, విద్యార్థులు చదువుకు దూరం అవుతారని దీన్ని వెంటనే కొనసాగించాలని, అదే విధంగా రాష్ట్రంలో ఉన్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రభుత్వ విద్యని బలోపేతం చెయ్యాల్సింది పోయి ప్రభుత్వ డిగ్రీ కాలేజీలలో టీచర్లని నియమించి, విద్యార్థులకు పాఠాలు చెప్పించకుండా తక్కువ శాతం గ్రూపుల హాజరు ఉన్న గ్రూప్స్ ని కాలేజీలలో తీసివేయడం అంటే పేద విద్యార్థులకు విద్యని దూరం చేయడమేనని వెంటనే దీనిని విరామించుకోవాలని అన్నారు. ఈ జిల్లా నుంచి 5 గురు ప్రతినిధులు వెళ్తున్నారని, జిల్లాలో ఉన్న సమస్యలని అఖిల భారత మహాసభలో చర్చించి భవిష్యత్తు పోరాటాలకు ప్రణాళిక రూపొందిస్తామని వీటి జయప్రదం కోసం విద్యారంగ అధికారులు, మేధావులు, శ్రేయోభిలాషులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సీహెచ్.వెంకటేష్, జిల్లా సహాయ కార్యాదర్శి సీహెచ్.రామకృష్ణ పాల్గొన్నారు.

విపత్తుల సమయాల్లో జాగ్రత్తలపై అవగాహన

9న మాన్యం జిల్లాలో శిక్షణ తరగతులు ప్రారంభం

విశాలాంధ్ర-రేగిడి: విపత్తుల సమయంలో అండగా నిలిచేందుకు నేషనల్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటీ ఆపదమిత్ర కార్యక్రమాన్ని ఈనెల 9న పార్వతీపురం మాన్యం జిల్లాలలో కార్యక్రమం ప్రారంభిస్తున్నట్లు జడ్పీ సీఈవో ఎం అశోక్ కుమార్ తెలిపారు. ఈ మేరకు బుధవారం రేగిడి ఎంపీడీవో కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఆపద మిత్రులో వాలంటీర్ల ఆశల గుర్తించేందుకు ఇప్పటికే మండల స్థాయి అధికారులు కు ఆదేశాలు జారీ చేశామన్నారు. విపత్తు జిల్లాలలో కమ్యూనిటీ వాలంటీర్లకు శిక్షణ ఇచ్చేందుకు ప్రభుత్వాల చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. పార్వతీపురం మాన్యంలో ఉన్నట్లు తెలిపారు విపత్తుల సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు చర్యలు పై 12 రోజులు పాటు శిక్షణ ఉంటుందని అన్నారు. మాన్యం జిల్లా ఇచ్చిన వాలంటీర్ల శాఖ వారిగా ఇప్పటికే గుర్తించుమన్నారు. జిల్లాలలో 17 మండలాల వరద ముంపు ప్రాంతాలు ఉన్నప్పటికీ అన్ని మండలాలలో వర్తించేలా చర్యలు తీసుకున్నామన్నారు. వాలంటీర్ల ఆసాల చిరునామా మొబైల్ ఫోన్ నెంబర్లు ఆధార్ తో సహా ఈనెల 8 నాటికి అందజేయాలన్నారు. విజయనగరం జిల్లాలలో 27 మండలాలు పార్వతీపురం 15 మండలాల్లో డిసెంబర్ 15 నాటికి గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళిక 2023- 24 ఆర్థిక సంవత్సరాల కు ప్రజా ప్రతినిధులు అధికారులకు సచివాలయాల శాఖల వారీగా అధికార సిబ్బందికి శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. మండలాల వారీగా బడ్జెట్ ప్రణాళికలు నిర్వహించాలని ఎంపీడీవోలుకు ఆదేశాలు ఇచ్చామని తెలిపారు. పారదర్శకంగా బడ్జెట్ ఉండేలా ప్రణాళికలు రూపొందించాలని సూచించమన్నారు. అనంతరం జిల్లా బడ్జెట్లో ఉంటుందన్నారు. జడ్పీ సీఈవో పాటు ఎంపీడీవో జి కాశి విశ్వనాధరావు ఉన్నారు.

విజయవంతంగా ముగిసిన రోబోటిక్ వర్క్‌షాప్

విశాలాంధ్ర-శృంగవరపుకోట : ఎస్.కోట మండలం, ధర్మవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గల అటల్ టింకరింగ్ ల్యాబ్ ఆధ్వర్యంలో రోబోటిక్స్ వర్క్ షాప్ విజయవంతంగా ముగిసిందని ల్యాబ్ ఇంచార్జ్ వానపల్లి రమేష్ బుధవారం తెలిపారు. మంగళ, బుధ రెండు రోజుల పాటు నిర్వహించిన రోబోటిక్ వర్క్ షాప్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు బెహరా లక్ష్మీ ప్రారంభించారు. ఇందులో 45 మంది విద్యార్థులు 6వ తరగతి నుండి 9వ తరగతి వరకు గల విద్యార్థులు పాల్గొన్నారని, ఎనిమిది గ్రూపులలో విడిపోయి 8 రోబోట్ లను తయారు చేసి ప్రదర్శించారని ల్యాబ్ ఇంచార్జ్ రమేష్ తెలిపారు. ఈ వర్క్ షాప్ లో విద్యార్థులకు టెక్ టీమ్స్ సొల్యూషన్స్ నుండి వచ్చిన మెంటర్లు జయశ్రీ, సుధారాణి అటల్ టింకరింగ్ ల్యాబ్ ఇన్చార్జ్ వి.రమేష్, భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు శాంతికుమారి, వీరాస్వామి, జీవశాస్త్ర ఉపాధ్యాయులు బి.జయ, అనంతలక్ష్మి, బి.శ్రీదేవి మార్గదర్శకత్వం వహించారు. కార్యక్రమానికి బుధవారం విజయనగరం జిల్లా సైన్స్ కోఆర్డినేటర్ మిర్యాల కృష్ణారావు సందర్శించి విద్యార్థులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. భావిభారత శాస్త్రవేత్తలుగా విద్యార్థులు ఎదగాలని సూచించారు. అందుకు అటల్ టింకరింగ్ ల్యాబ్లు ఎంతగానో సహకరిస్తాయని తెలియజేశారు. ప్రతి ఒక్క విద్యార్థి నూతన సాంకేతికతను అలవర్చుకోవాలని, అటల్ టింకరింగ్ ల్యాబ్ లలో ప్రాజెక్టులను చేసి స్థానిక సమస్యలకు నూతన పరిష్కారాలు కనుగొనాలని పిలుపునిచ్చారు. ఉపాధ్యాయులు శాంతకుమారి, ఏవి స్వామి, జయ, అనంతలక్ష్మి, శ్రీదేవి, వి.ఈ.సత్యనారాయణ, బి.కిరణ్ కుమార్, రహీం షేక్ లాల్, విద్యార్థులు పాల్గొన్నారు.

తెర్లాంలో రికార్డులు పరిశీలించిన డిఎస్పీ మోహనరావు

విశాలాంధ్ర-తెర్లాం: మండల కేంద్రం లో బుదవారం స్థానిక పోలీస్‌స్టేషన్ రికార్డులు పరిశీలించిన డిఎస్పీ మోహనరావు. తెర్లాం ఎస్ ఐ రమేష్ నాయుడు తో మాట్లాడుతూ స్టేషన్ పరిధిలో ఉన్న కిందస్థాయి సిబ్బంది అంత సక్రమంగా విధులు నిర్వహి స్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు.అలాగే రికార్డులు అన్ని పరిశీలించారు. డి ఎస్పీ ప్రెస్ మీటింగ్ లో మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ వస్తున్న సందర్భంగా ప్రజలు పలు జాగ్రత్తలు పాటించాలి అని అన్నారు.దొంగలు ఎక్కువగా తిరుగుతున్నారు అని ఆబరణాలు, నగదు ఇంట్లో లేని సమయంలో దొంగలించిన అవకాశం ఉంది కనుక ప్రజలు పోలీస్ వారి ఆదేశాలు పాటించాలి అని కోరారు.పండగ నిమిత్తం దేవుని పూజలు కోసం బయటకు వెళ్ళాలంటే గట్టి తాళాలు వేసుకుని జాగ్రత్తలు పాటించాలి అని అన్నారు.అలా పాటించక పోతే దొంగతనాలు జరిగే అవకాశాలు ఉన్నాయని , జరిగిన తర్వాత భాద పడడం తప్ప చేసేది ఎం ఉండదని వివరించారు.అలాగే రెండు మూడు రోజులు ఊరు వెళ్లినట్లు అయితే మీ మీ పరిధిలో ఉన్న పోలీస్ లకు సమాచారం ఇవ్వాలని అల అయితే పోలీస్ వారు మీ ఇంటి పై దృష్టి పెట్టి దొంగతనం జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటారని తెలిపారు. క్రిస్మస్ , సంక్రాంతి పండుగలు వస్తున్నాయి కనుక దొంగలు కు దొంగతనాలకు ఏ మాత్రం అవకాశం ఇవ్వకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. అలాగే రాత్రి, పగలు వేళల్లో అనుమానాస్పదంగా ఎవరైనా వ్యక్తులు తిరిగినట్లు అయితే పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని కోరారు.అలాగే రాత్రి వేళల్లో ఇసక తో నాటు బల్లు తిరుగుతున్నాయి అని ప్రమాదాలు అయ్యే అవకాశాలు ఉన్నాయి కనుక ఆ ఎడ్లు బల్లుకు ముందు వెనుక డేంజర్ లైట్లు తగిలించాలని ఎస్ఐ కు ఆదేశించారు.

రానున్న ఎన్నికల్లో టిడిపి విజయానికి కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి బేబీనాయన, తెంటు

విశాలాంధ్ర - బొబ్బిలి: ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా బుధవారం నియోజకవర్గంలో టీడీపీ ఎమ్మెల్యే తెంటు. లక్షుంనాయుడు, టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి ఆర్.వి.ఎస్.కె.కె. రంగారావు (బేబినాయన) లు తెలుగుదేశం పార్టీ జాతీయపార్టీ అధ్యక్షులు నారా.చంద్రబాబు నాయుడు ఆదేశాలు మేరకు నియోజకవర్గంలో గల బాడంగి, తెర్లాం, బొబ్బిలి మండలాల తెలుగుదేశం పార్టీ కార్యాలయాలలో మరియు రాజా ప్యాలస్లో రాష్ట్రానికి ఇదేమి ఖర్మ రా గోడ పత్రికలను విడుదల చేశారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులుతో కలసి ఇంటి ఇంటికి వెళ్లి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో ప్రజలు ఏ విధంగా ఇబ్బందులు పడుతున్నారో,ఎలాంటి సమస్యలు ఎదుర్కొంటున్నారో అడిగి తెలుసు కొన్నారు. ప్రజలు కూడా వారి యొక్క ప్రధాన సమస్యలను తెలియజేశారని తెలిపారు. రాబోయే రోజుల్లో మళ్ళీ తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఏర్పాటు అవుతుందని ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు అధికారంలోనికి వస్తారని, ప్రజా సంక్షేమ పథకాలతో పాటు, రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి, సంపదను సృష్టించి మరిన్ని పథకాలతో పాటు యువతకు ఉద్యోగ అవకాశాలు తీసుకొస్తారని తెలుగుదేశం పార్టీ విజయానికి ప్రతి ఒక్కరు సైనికుల పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మూడు మండలాలకు చెందిన టిడిపి నాయకులు పాల్గొన్నారు.

జోరుగా వాహన తనిఖీలు

విశాలాంధ్ర-భోగాపురం : రోడ్డు భద్రతా చర్యల్లో భాగంగా వాహన తనిఖీలను విజయ విజయనాథ్ ఆధ్వర్యంలో ఎస్సై కృష్ణమూర్తి భోగాపురంలో బుధవారం చేపట్టారు. రహదారి ప్రమాదాల నివారణలో భాగంగా నిరంతరం వాహన తనిఖీలు చేస్తూ, సరైన ధ్రువీకరణ పత్రాలు ఉన్నది లేనిది, ప్రతి ఒక్కరు వాహన భద్రత ప్రమాణాలు పాటిస్తున్నది లేనిది తనిఖీ చేశారు. వాహనాలు నడిపే వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి, వాహనానికి సంబంధించి పేపర్లు కలిగి ఉండాలని, డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిని తెలియజేస్తూ, ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడపవద్దన్నారు. అలాగే ట్రాఫిక్ చలానాలు కట్టని వాహనదారులతో చలానాలు కట్టించారు. ...

ఫర్నీచర్ విక్రయానికి 23న బహిరంగ వేలం

వినియోగదారుల కమిషన్ జిల్లా ప్రెసిడెంట్ నాగసుందర్

విశాలాంధ్ర-విజయనగరం : వినియోగదారుల కమిషన్ కార్యాలయ పరిధిలో ఉన్న ఫర్నీచర్, కంప్యూటర్లు, ఫ్యాన్లు, కీ బోర్డులు, బ్యాటరీల విక్రయం నిమిత్తం ఈ నెల 23న బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు వినియోగదారుల కమిషన్ జిల్లా ప్రెసిడెంట్ ఆర్. వెంకట నాగసుందర్ ఓ ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర కమిషన్ ఉత్తర్వుల మేరకు నిబంధనలను అనుసరించి ఈ నెల 23వ తేదీ సాయంత్రం 3.00 గంటలకు జిల్లా కమిషన్ కార్యాలయ పరిధిలో బహిరంగ వేలం జరుగుతుందని ఆసక్తి కలిగిన వారు పాల్గొనవచ్చని పేర్కొన్నారు.

జాతీయ స్థాయి కరాటే పోటీలలో స్వర్ణ పతకం సాధించిన రవీంద్రభారతి స్కూల్ విద్యార్థి

విశాలాంధ్ర,-శృంగవరపుకోట : ఈ నెల 2 నుండి 5వ తేదీ వరకు జరిగిన జాతీయ కరాటే పోటీలలో ఎస్.కోట రవీంద్ర భారతి స్కూల్ నుండి అండర్ 12 వయస్సు కతా విభాగంలో పాల్గొన్న శ్రీనాధు నీలేష్ బంగారు పతకాన్ని సాధించాడు. నీలేష్ కు కోచ్ గా వి.శ్రీనివాసరావు బ్లాక్ బెల్ట్ ఫిఫ్త్ డాన్ గా వ్యవహరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ జి.శివ కుమార్, అధ్యాపకులు విద్యార్థి నీలేష్ ను, కోచ్ వి. శ్రీనివాసరావును అభినందించారు.

పీఆర్సి బకాయిలు వెంటనే చెల్లించాలి

ఎస్టీయు జిల్లా అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు అప్పారావు, శ్యామ్

విశాలాంధ్ర -విజయనగరం టౌన్ : పి ఆర్ సి బకాయిలను వెంటనే చెల్లించాలని ఎస్ టి యు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వై అప్పారావు, డి శ్యామ్ డిమాండ్ చేశారు. బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా పిలుపులో భాగంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2022 మార్చిలో చెల్లిస్తామని చెప్పిన పిఆర్సి బకాయిలు ఇంతవరకు చెల్లించలేదన్నారు. సిపిఎస్ ఉద్యోగులకు డి ఏ అరియర్స్ 2019 నుండి జమ చేయలేదన్నారు. మెడికల్ బిల్ మంజూరులో జాప్యాన్ని నివారించాలని, కరోనా బారిన పడిన ఉద్యోగుల వేడుకల బిల్లు జాప్యం జరగకుండా చూడాలన్నారు. అనంతరం జిల్లా ఉపాధ్యక్షులు జేసి రాజు మాట్లాడుతూ ప్రతి నెల ఉద్యోగులకు ఒకటవ తేదీన జీతాలు వచ్చే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఉపాధ్యాయుల బోధనకు ఆటంకం కలుస్తున్న యాప్లను తక్షణమే రద్దు చేయాలన్నారు. రాష్ట్ర గిరిజన కమిటీ కన్వీనర్ శ్రీనివాస దొర మాట్లాడుతూ ఉపాధ్యాయ, ఉద్యోగులకు జీతాలు చెల్లింపు విషయములో అలసత్వం వహించడం సరైన పద్ధతి కాదన్నారు సమస్యలు పరిష్కారం కాకుంటే రాష్ట్రస్థాయిలో ఈనెల 20న చలో విజయవాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ధర్నా అనంతరం డిఆర్ఓ ఎం గణపతి రావు కు వినతి పత్రం సమర్పించారు ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు పి నారాయణ రావు, జిల్లా కార్యవర్గ సభ్యులు బాలాజీ, నారాయణరావు, రామకృష్ణ, జాషువా ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

పట్టభద్రులు 9లోగా ఓటు నమోదు కావాలి

విశాలాంధ్ర -నెల్లిమర్ల: పట్టభద్రులు తమ ఎమ్మెల్సీ ఓటును ఈ నెల 9 లోగా నమోదు చేసుకోవాలని సెంచూరియన్ యూనివర్సిటీ వైస్ ఛాన్సెలర్ ప్రొఫెసర్ జీఎస్ఎన్ రాజు పిలుపు నిచ్చారు. బుధవారం విశ్వావిద్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశాలలో ఓటు అనేది వజ్రాయుధం వంటిదన్నారు. ఓటు హక్కు రాజ్యాంగం మనకు కల్పించిన హక్కు అన్నారు. ఎన్నికల్లో మంచి విజ్ఞత ఉన్న వ్యక్తిని ఎన్నుకోడానికి మనకున్న ఏకైక ఆయుధం ఓటు అని గుర్తెరాగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సమయం హేమంత్ కుమార్, ఏయూ ఐక్య విద్యార్థి ఫ్రెండ్ చైర్మన్ గవర జగన్మోహన్, రూప రాంబాబు, గురవయ్య, అల్లిపిల్లి గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

శంబల నగరి ఆధ్యాత్మిక నిలయంలో గాయత్రి విగ్రహాల వితరణ

విశాలాంధ్ర-శృంగవరపుకోట: హైందవ ధర్మ పునరుద్ధరణలో భాగంగా, ఋషుల తపస్సు, చైతన్యాన్ని సమాజానికి అందించి, వారిలో తపన, దర్మం, త్యాగంతో కూడిన జీవన విదానం మెరుగు పరచుకోవటానికి తపస్సు శక్తి అనుభవం, చైతన్య అనుభూతిని నింపి ఉన్న గాయత్రి విగ్రహాల వితరణ మహోత్సవ కార్యక్రమాన్ని ఎస్.కోట మండలం, రాజీపేట వద్ద గల శంబల నగరిలో బుధవారం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంతానం కలగని దంపతులకు ఋషి చైతన్య తీర్థ వితరణ, 90రోజుల లోపు చిన్నారులకు నామకరణంతో పాటు వ్యాధినిరోధక శక్తి కలిగించే తీర్థం పంపిణీ చేశారు. ఆశ్రమం నిర్వాహకులు మాట్లాడుతూ జనవరి 6వ తేదీన నిర్వహించనున్న కార్యక్రమంలో కూడా పాల్గొన వచ్చునని తెలిపారు.

రైతులు దగ్గరుండి భూ సర్వే చేయించుకోవాలి

ఇప్పటి వరకు 179 గ్రామాల్లో సమగ్ర సర్వే పూర్తి
భూ సమస్యల పరిష్కారానికి ఇదొక సువర్ణావకాశం
కలెక్టర్ సూర్యకుమారి

విశాలాంధ్ర-విజయనగరం : భూముల రీసర్వే నిర్వహిస్తున్నప్పుడు రైతులు దగ్గరుండి తమ భూముల కొలతలు తీయించుకోవాలని జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి కోరారు. రైతుల సమక్షంలోనే వారి భూములను సర్వే చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న భూముల రీ-సర్వే ప్రక్రియ ఒక సువర్ణావకాశం లాంటిదని, దీనిని రైతులంతా సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. దాదాపు వందేళ్ల తరువాత జరుగుతున్న ఈ భూ సర్వే ప్రక్రియ పూర్తయితే, భూ సమస్యలకు, వివాదాలకు పరిష్కారం లభిస్తుందని చెప్పారు. జిల్లాలో రీ సర్వే ప్రక్రియ విజయవంతంగా జరుగుతోందని ఆమె ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మొదటి దశలో భాగంగా ఇప్పటి వరకు 24 మండలాల్లోని 179 గ్రామాల్లో సమగ్ర భూ సర్వే పూర్తయ్యిందని, సుమారు 11వేల మందికి వెబ్‌ల్యాండ్‌లో నమోదు చేయడం ద్వారా, వారి భూములపై సర్వ హక్కులను కల్పించడం జరిగిందని తెలిపారు. రైతులు అపోహలను విడనాడి, అధికారులకు పూర్తి స్థాయిలో సహకరిస్తే, సమగ్ర భూ సర్వేను మరింత విజయవంతంగా వేగంగా పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. భూ సర్వే నిర్వహిస్తున్నప్పుడు, రైతులు తప్పనిసరిగా తమ భూములవద్ద ఉండి, ప్రక్రియను పూర్తి చేయించుకోవాలని, అక్కడే సందేహాలను నివృత్తి చేసుకోవాలని కలెక్టర్ కోరారు. దీనికోసం ముందుగానే ఆయా రైతులకు సమాచారం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

ఎన్నో ఉపయోగాలు: సర్వే వల్ల సాదా బై నామా ద్వారా జరిపిన లావాదేవీలకు శాశ్వత హక్కులు లభిస్తాయని, ప్రభుత్వ, దేవాదాయ భూములకు రక్షణ కలుగుతుందన్నారు. ప్రధానంగా రైతులు ఎదుర్కొంటున్న జీవితకాల సమస్యలకు ఈ సర్వేద్వారా పరిష్కారం లభిస్తుందని ఉద్ఘాటిం చారు. ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ రైతులు తిరగాల్సిన పనిలేదని, పైసా ఖర్చు లేకుండా తన ఆస్తికి సర్వ హక్కులూ లభిస్తాయని తెలిపారు. ఈ సర్వే ప్రక్రియ ద్వారా సాగుచేసుకుంటున్న పొలాలతో పాటు 4 లక్షల ఖాతాలకు సంబంధించిన గ్రామ కంఠాలకు, సాదా బై నామా ద్వారా జరిగిన లావా దేవీలకు కూడా సంపూర్ణ హక్కులు లభిస్తాయని వివరించారు. వారసత్వంగా వచ్చిన భూములకు కుటుంబ సభ్యుల సమక్షంలోనే చిటికెలో పరిష్కారం లభిస్తుందన్నారు. సరిహద్దు గొడవులు.. పంపకాల చిక్కులు తొలగిపోతాయని తెలిపారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి జరుగుతున్న ఈ సర్వే వల్ల భూములకు సంబంధించి ప్రత్యేక ఎల్.పి.ఎం. నంబర్ ద్వారా అన్ని వివరాలు క్యూ ఆర్ కోడ్‌లో నిక్షిప్తమై ఉంటాయని, దీంతో భవిష్యత్తులో సంబంధిత రైతుల అనుమతి లేకుండా పేర్లు గానీ, సరిహద్దులు గానీ మార్చలేరని తెలిపారు. చివరికి రిజిస్ట్రేషన్ చేసేటప్పుడు కూడా ఓటీపీ వస్తే గానీ ప్రక్రియ ముగియదన్నారు. అత్యంత కచ్చితత్వం, భద్రతా ప్రమాణాలు పాటిస్తూ 20వేల సర్వే రాళ్లను రైతుల భూముల సరిహద్దుల్లో పాతడం జరిగిందని తెలిపారు.

త్వరలో భూహక్కు పత్రాల పంపిణీ : జిల్లాలో సమగ్ర భూ సర్వే ప్రక్రియలో భాగంగా మొదటి దశ విజయవంతంగా ముగిసిందని, మూడు రెవెన్యూ డివిజన్ల పరిధిలోని 24 మండలాల్లో రీ-సర్వే పూర్తయిందని తెలిపారు. దాదాపు 179 గ్రామాల్లోని 11వేల మంది రైతులకు త్వరలోనే సంబంధిత భూ హక్కు పత్రాలు పంపిణీ చేసేందుకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లూ పూర్తి చేసిందని తెలిపారు. రెండో దశక్రింద మరో 150 గ్రామాల్లో సర్వే చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని, ఫిబ్రవరి ముగిసే నాటికి మరొక 75 గ్రామాల్లో సర్వే ప్రక్రియను పూర్తి చేసేందుకు కార్యాచరణ చేపట్టినట్టు కలెక్టర్ తెలిపారు.

మద్దతు ధరకు ధాన్యం విక్రయించాలి : జాయింట్ కలెక్టర్ ఆనంద్

విశాలాంధ్ర - గరుగుబిల్లి : ప్రభుత్వము ప్రకటించిన మద్దతుధరకు ధాన్యం విక్రయించాలని జాయింట్ కలెక్టర్ ఓ.ఆనంద్ రైతులను కోరారు. బుదవారం మండలపరిధిలోని చినగుడబలో జాయింట్ కలెక్టర్ పర్యటించారు .ముందుగా ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీచేశారు. తేమ, నాణ్యత కొలిచే యంత్రాల పనితీరును పరిశీలించారు. ధాన్యం కొనుగోలు కేంద్రం సిబ్బంది నుండి వివరాలు అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం కొనుగోలు సాఫీగాజరుగుటకు అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. ధాన్యం కొనుగోలుపై రైతులు పూర్తిఅవగాహన పొందాలని కోరారు. మద్దతుధర కంటే తక్కువధరకు విక్రయించవద్దని పిలుపునిచ్చారు. ప్రభుత్వము ద్వారా కొనుగోలుచేసిన ధాన్యము నింపడానికి రైతులే గోనెసంచులను ఏర్పాటు చేసుకుంటే, ప్రతి 40కిలోల సామర్థ్యంగల గోనెసంచికి రూ.3.39పైసలు చెల్లించడం జరుగుతుందన్నారు.

రైతులకు ధాన్యం రవాణాఖర్చులు చెల్లించుటకు నిర్ణయించినట్లు జాయింట్ కలెక్టర్ తెలిపారు. ధాన్యంరవాణా అంశాన్ని కాంట్రాక్టర్లకు అప్పగించడం జరిగిందని, అయితే రైతులధాన్యం కొనుగోలు నిబంధనలకు అనుగుణముగా కొనుగోలుకేంద్రాల ద్వారా కొనుగోలుచేసిన తరువాత రైస్ మిల్లులకు తరలించడానికి అయ్యే రవాణా చార్జీలు రైతులు భరిస్తే దానిని చెల్లిస్తామని ఆయన వివరించారు. ప్రభుత్వం నిర్దేశించిన ధరలను రైతులకు ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు. పార్వతీపురం డివిజన్లో 8 కిలో మీటర్ల వరకు ఒక మెట్రిక్ టన్నుకు రూ. 295 లు, పాలకొండడివిజన్లో మూడు వందలరూపాయలు స్లాబ్ ధర చెల్లించడం జరుగుతుందన్నారు. 8 నుండి 20 కిలో మీటర్లు వరకు ప్రతిఅదనపు కిలోమీటరుకు ఒక మెట్రిక్ టన్నుకు ఏడు రూపాయలు, 20 నుండి 40 కిలో మీటర్ల వరకు ప్రతి అదనపు కిలో మీటరుకు మెట్రిక్ టన్నుకు ఆరున్నర రూపాయలు, 40 నుండి 80 కిలో మీటర్లు వరకు ప్రతి అదనపు కిలోమీటరుకు మెట్రిక్ టన్నుకు 6 రూపాయలు, 80 కిలోమీటర్లు పైబడి ప్రతి అదనపు కిలోమీటరుకు మెట్రిక్ టన్నుకు 5.50 రూపాయలు చెల్లించడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ అజూరఫీజాన్, మండల వ్యవసాయశాఖ అధికారి రేగిడి. విజయభారతి, రైతులు, సచివాలయ వ్యవసాయ సహాయకులు తదితరులుపాల్గొన్నారు.

గ్యాసు, పోపులు బిల్లులలో పర్సంటేజ్ అక్రమ వసూలుపై చర్యలు చేపట్టండి

విశాలాంధ్ర - బొబ్బిలి : ఐసీడీఎస్ పరిధిలో గ్యాస్, పోపులు బిల్లులు అంగన్వాడి సెంటర్‌కి చెల్లిస్తు న్నప్పుడు ఉప ఖజానా శాఖ కార్యాలయ సిబ్బందికి, సూపర్వైజర్ల, పి.ఒలకు 10 శాతం కమిషన్ చెల్లించాలని డిమాండ్ చేయడం దుర్మార్గ చర్యలని సిఐటీయు నాయకులు ఖండించారు. గ్యాస్, పోపులు, కారం, కాయగూరలు, చింతపండు, ఉల్లిపాయలు, వంటకు కావలసిన వస్తువులకు ప్రభుత్వంఒక్కొక్కరికి బాలింతలు, గర్భిణీ స్త్రీలకు 4-50 పిల్లలకు రెండు రూపాయల 75 పైసలు చెల్లిస్తున్నది. ఉదాహరణకు ఒక సెంటర్లో పదిమంది గర్భిణీ స్త్రీలు 20 మంది పిల్లలు ఉంటే నెలకు ప్రభుత్వం ఇచ్చేది 2600/- ఈ 30 మందికి గ్యాస్, వంట కావలసిన కాయగూరలు దగ్గర నుండి అన్నీ అరకులకు 2600/- రూపాయలతో ఏ విధంగా పోషకాహారం పెడతారని సిఐటీయు జిల్లా అధ్యక్షులు వి శంకరరావు సిఐటీయు జిల్లా కమిటీ సభ్యులు ఎ. సురేష్, ఎస్. గోపాలు అన్నారు. అంగన్వాడీ టీచర్లు మేము ఈ పర్సంటేజ్ చెల్లించలేము అని అంటే మీరు డ్యూటీలు సక్రమంగా చేస్తున్నారా ..? అని బెదిరిస్తూ రామభద్రపురం మండలంలో, జిల్లాలో చాలా చోట్ల పర్సంటేజీలు తీసుకుంటున్నారని, దీనిపై జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని సిఐటియు డిమాండ్ చేస్తున్నది.

జయహో బీసీ మహజనసభలో పాల్గొన్న ఎమ్మెల్యే, డీసీసీబీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే హైమావతి

విశాలాంధ్ర - వేపాడ : వెనుకబడిన కులాల వారికి ప్రభుత్వం ఏం చేయాలో ఏం చేసిందో తెలియ జెప్పెందుకు గాను విజయవాడలో ఏర్పాటు చేసిన జయహెూ బీసీ మహజనసభను విజయవంతం చేసేందుకు స్థానిక ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిదులు, నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి వెళ్ళిన సంగతి తెలిసిందే. ఈ భారీ బహిరంగ సభలో ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు వెంట మండలానికి చెందిన డీసీసీబీ చైర్మన్ వేచలపు వెంకట చిన రామునాయుడు, ఎస్ కోట మాజీ ఎమ్మెల్యే శోభా హైమావతి, ఎంపీపీ సత్యవంతుడు, జెడ్పీటీసీ ఎస్ అప్పారావు, మండల పార్టీ అధ్యక్షుడు మమ్ములూరి జగ్గిబాబు, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు నిరుజోగి వెంకటరావు లతో పాటు సర్పంచులు ఎంపీటీసీలు అక్కడ తళుక్కుమని మెరి సారని చెప్పవచ్చు. పిలుపుమేరకు పార్టీ శ్రేణులన్నీ సభకు తరలి రావడం పట్ల ఎమ్మెల్యే శ్రీనివాసరావు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.

66 మంది గర్భిణీలకు సాయి ప్రేమామృతం

విశాలాంధ్ర - వేపాడ : మండలంలోని బానాది గ్రామానికి చెందిన శ్రీసత్యసాయి భజనమండలి సభ్యులు మండల కేంద్రం వేపాడలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 66మంది గర్భిణీ స్త్రీలకు, వారి సహాయకులకు బుధవారం సాయి ప్రేమా మృతం అందజేశారు.శ్రీసత్యసాయి జిల్లా అధ్యక్షులు సునీల్ కుమార్ ఆదేశాల మేరకు జోన్ 3భజన మండలి సభ్యులు చేసిన ఈ సేవా కార్యక్రమం లో 5మంది మహిళలు 11మంది పురుషులు పాల్గొనగా ఆస్పత్రి వైద్యాధికారి డాక్టర్ కే రాజు, సిబ్బంది సహకరించారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల తనిఖీ

విశాలాంధ్ర - సీతానగరం : మండలంలోని నిడగల్లు, పాపంవలస గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను, ధాన్యం నిల్వలను ఐటీడీఏ ప్రాజె క్టు అధికారి విష్ణు చరణ్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతులు ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకు ధాన్యం విక్రయించాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రం నుండి రైస్ మిల్లులకు రవాణా చేసే ధాన్యానికి రవాణా చార్జీలు ఇవ్వడం జరుగుతుందని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రానికి తెచ్చే ధాన్యానికి గోనె సంచులు ధరలు కూడా చెల్లించడం జరుగు తుందని ఆయన వివరించారు. మిల్లర్లు ప్రమేయం లేకుండా ధాన్యం కొనుగోలు సజావుగానే సాగు తుందన్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆయనతో పాటు మండల వ్యవసాయ అధికారి అవినాష్, రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

అడ్డాపుశీలలో సీసీ రోడ్డు నిర్మాణం

విశాలాంధ్ర - పార్వతీపురం రూరల్ : ఎమ్మెల్యే అలజంగి జోగారావు సహకారంతో అడ్డాపుశీల గ్రామంలో పంచాయతీ నిధులతో గ్రామంలో ఆంజనేయ గుడి నుండి మెయిన్ రోడ్డు వరకు సీసీ రోడ్ బుధవారం నిర్మాణం చేపట్టారు. కాశీ విశ్వేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ అక్కినేన సుందర్ నాయుడు కొబ్బరికాయ కొట్టి రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ రామోలు పోలమ్మ, వైసీపీ నాయకులు రామకృష్ణ, మండల పంచాయతీరాజ్ ఇంజనీర్ చంద్రమౌళి, టెక్నికల్ అసిస్టెంట్ సురేష్ పర్యవేక్షణ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ పోలమ్మ, వైసిపి నాయకులు రామకృష్ణ మాట్లాడుతూ గ్రామాభివృద్ధి కోసం రోడ్డు నిర్మాణాలు చేపడ్డ జరుగుతుందని అదేవిధంగా ఎమ్మెల్యే జోగారావు సూచనల మేరకు గ్రామ అభివృద్ధికి ప్రణాళిక రూపొందించడం జరుగుతుందని తెలిపారు. ఇంతవరకు ఈ రహదారి గోతులు మయంగా ఉండడంతో గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతుండేవారు ప్రజలు రాకపోకల్ను చేస్తున్న ఇబ్బందులను గ్రహించి రోడ్ను నిర్మాణం నూతనంగా చేపట్టడంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

గిరిజనుల సమస్యలు పరిష్కరించండి

విశాలాంధ్ర - పార్వతీపురం రూరల్ : గిరిజనుల సమస్యలు పరిష్కరించాలని మాజీ ఎంపీపీ టీడీపీ అరకు పార్లమెంటరీ ఉపాధ్యక్షులు గొట్టాపు వెంకట నాయుడు అన్నారు గురువారం మండలంలోని కొత్త లిడికి వలస గిరిజన గ్రామాల్లోనికి వెళ్లి ఆ గిరిజనులలో కలుసుకొని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం ఇచ్చిన ఇల్లు ను గిరిజనులు పునాదులు వరకు నిర్మించుకున్నారని నేటి వరకు కూడా బిల్లులు చెల్లించలేదని వాపోయారు. అదేవిధంగా గిరిజన అభివృద్ధి కోసం ఉన్న ట్రైకర్ రుణాలు కూడాన్ను ప్రభుత్వం ఇవ్వకపోవడంతో వ్యక్తిగత సామాజిక అభివృద్ధికి నోచుకోలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అద్దే విధంగా గిరిజన గ్రామాలకు రోడ్లు కూడా సక్రంగా వేయలేదని దీనివలన నిత్యం రాకపోకలక్ను మైదాన ప్రాంతాలకు చేస్తున్నన గిరిజనులు తీవ్రర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజనుల కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నామని ప్రకటనలకే తప్ప ఆచరణలో కనిపించలేదని అన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిని చేస్తే తప్ప గిరిజనుల కష్టాలు తీరవని అన్నారు.

భూహక్కు పత్రాలలో తప్పులుంటే మార్పులు చేసుకోవచ్చు

విశాలాంధ్ర - పార్వతీపురం/బెలగాం : భూహక్కు పత్రాలలో తప్పులుంటే మార్పులు చేసుకో వచ్చునని జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ తెలిపారు. బుధవారం తహశీల్దార్ల, రెవెన్యూ సిబ్బందితో భూ సర్వేపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ సూచనలిస్తూ భూహక్కు పత్రాలలో ఫోటో మిస్సింగు, వివరాలు నమోదులో తప్పులుంటే మార్పులు చేయాలని అధికారులను ఆదేశించారు. భూ హక్కు పత్రాలలో తప్పులున్నా, భూమి వివరాలు నమోదు కాకున్నా రైతులు ఆందోళన చెందనవసరం లేదని, మ్యుటేషన్ ధరఖాస్తు ద్వారా మార్పులు చేసుకోవచ్చని తెలిపారు. ఈ విషయాన్ని రైతు లందరికీ విలేజ్ రెవిన్యూ అధికారులు తెలియజేయాలన్నారు. నోటీసులు రైతులందరికీ వ్యక్తిగతంగా అందజేసి, రశీదులు తీసుకొని రికార్డు చేయాలన్నారు. భూ సర్వేకు సంబంధించిన మొత్తం రికార్డు భద్రపరచాలన్నారు. రైతుల వివాదాలకు సంబంధించిన వారి వాదనలను, రికార్డులను, మొబైల్ కోర్టు ఆర్డర్లను భద్రపరచాలని తెలిపారు. రీ సర్వే ప్రక్రియ పక్కాగా అమలుచేయాలని అదికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టు ఒ.ఆనంద్, సబ్ కలెక్టరు నూరుల్ కమర్, జిల్లా రెవిన్యూ అధికారి జె. వెంకటరావు, జిల్లా సర్వే సెటిల్మెంటు అధికారి కె.రాజకుమార్, తహశీల్దార్లు, మండల సర్వేయర్లు, విఆర్ఒలు పాల్గొన్నారు.

మోటార్ సైకిల్ ఢీకొని ఇద్దరికి గాయాలు

విశాలాంధ్ర - బెలగాం : మోటార్ సైకిల్ ఢీకొని ఇద్దరికి గాయాలైన సంఘటన మంగళవారం రాత్రి జరిగింది. పార్వతీపురం జిల్లా ఆసుపత్రి ఔట్ పోస్టు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సీతానగరం మండల కేంద్రం కుమ్మరివీధికి చెందిన తెప్పలవలస శంకరరావు బొబ్బిలి గ్రోత్ సెంటర్ లో గల ఆరోదా కంపెనీలో కంట్రోల్ ఆపరేటర్ గా పనిచేస్తున్నాడు. మంగళవారం రాత్రి తన బావమరిది చింతల పవన్ కుమార్ తో కలసి సీతానగరం నుండి బొబ్బిలి మోటార్ సైకిల్ పై వెళ్తుండగా చినభోగిలి గ్రామం అంబేద్కర్ విగ్రహం దగ్గరకు వచ్చేసరికి బొబ్బిలి వైపు నుంచి సీతానగరం వస్తున్న గుర్తు తెలియని మోటార్ సైకిల్ ఢీకొట్టి వెళ్లిపోయాడు. ఈసంఘటనలో శంకరరావుకు, పవన్ కుమార్ కు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు వెంటనే పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి తరలించారు. వైద్యులు చికిత్స అందించారు. ఔట్ పోస్టు పోలీసులు వివరాలు నమోదు చేసినట్లు తెలిపారు.

ఉత్సాహంగా జిల్లా స్కూల్ గేమ్స్ త్రోబాల్ పోటీలు

విశాలాంధ్ర - శృంగవరపుకోట : శృంగవరపుకోట ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో బుధవారం ఉదయం స్కూల్ గేమ్స్ జిల్లా స్థాయి త్రో బాల్ అండర్ 14, 17 బాల బాలికలకు ఎంపిక పోటీలు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు జి.లక్ష్మణరావు ఆధ్వర్యంలో బుధవారం జరిగాయి. పోటీల ప్రారంభానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ ఎస్.వి. సత్యశేఖర్, జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి ఎల్.వి.రమణ ,ప్రధానోపాధ్యాయులు జోగేందర్ ,జిల్లా వ్యాయమ ఉపాధ్యాయుల సంఘం కార్యదర్శి కె.సన్యాసినాయుడు, త్రోబాల్ సంఘం కార్యదర్శి లక్ష్మన్ ,పొట్నూరు శ్రీరాములు పాల్గొని లాంఛనంగా ప్రారంభించారు. క్రీడాకారులనుద్దేశించి సత్యశేకర్ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి క్రీడాకారునికి ఎంతగానో ఉపయోగపడతాయని క్రీడలు ఆడటం వలన మానసికంగా వారి వారి మేధస్సు పరిపక్వత పొంది బాగా చదువుకో గలుగుతారని, క్రీడలు చదువులకు అడ్డంకి కావని, క్రీడల వలన ఉద్యోగ అవకాశాలు ఉన్నత చదువులకు సర్టిఫికెట్స్ ఎంతగానో ఉపయోగ పడుతున్నాయని తెలియజేశారు. ఈ పోటీల ఆర్గనైజింగ్ కార్యదర్శిగా వ్యవహరిస్తున్న ధర్మవరం జిల్లా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ పొట్నూరు శ్రీరాములు మాట్లా డుతూ ఇక్కడ ఎంపిక అయిన టీములు త్వరలో జరగబోవు రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు .ఈ ఎంపిక పోటీలలో 350 మంది క్రీడాకారులు ,40 మంది వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారని వీరికి శ్రీ వెంకటేశ్వర మెడికల్ షాప్ యజమాని శ్రీనివాసరాజు సమకూర్చారని తెలిపారు.

యువతను స్వయం ఉపాధి వైపు ప్రోత్సహించండి

జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లతో కలెక్టర్ ఎ.సూర్యకుమారి

విశాలాంధ్ర - విజయనగరం : జీవనోపాధికి ఉద్యోగం ఒక్కటే మార్గం కాదని, స్వయం ఉపాధి రంగంలో అనేక మార్గాలు ఉన్నాయని.. వీటిపై విద్యార్థులకు సంపూర్ణ అవగాహన కల్పించాలని జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ ఎ. సూర్య కుమారి పేర్కొన్నారు. యువతను ప్రధానంగా స్వయం ఉపాధి వైపు ప్రోత్సహించాలని సూచించారు. కేవలం ఉద్యోగాల కోసమే అందరూ ప్రయత్నిస్తే సంపూర్ణ స్థాయిలో అవకాశాలు రావని ఆమె అభిప్రాయపడ్డారు. వివిధ ప్రయివేటు జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లతో బుధవారం తన ఛాంబర్లో ఆమె ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. యువత - ఉపాధి, ఓటు నమోదు, సామాజిక పరివర్తన తదితర అంశాలపై సమీక్షించారు. విద్యార్థి జీవితంలో ఇంటర్మీడియట్ ప్రధాన దశ అని ఇక్కడే వారిలో మానసిక పరివర్తన కలిగేలా శిక్షణ అందించాల్సి ఉందని పేర్కొన్నారు. వారిలో మానవతా విలువలను పెంపొందించాలని, పెద్దలంటే గౌరవం పెరిగేలా పరివర్తన తీసుకు రావాలని సూచించారు. విద్యార్థులు ఎన్.సి.సి., ఎన్.ఎస్.ఎస్., ఎన్.వై.కె. గ్రూపుల్లో భాగ స్వామ్యం అయ్యేలా చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాళ్లను ఆదేశించారు. 17 సంవత్సరాల వయసు వచ్చిన వారందరూ తప్పకుండా ఓటు నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని చెప్పారు.

టెక్ బిలో చేరే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

12వ తరగతి ఎంపీసీ గ్రూపులో ఉత్తీర్ణులైన వారికి డిగ్రీతో పాటు ఉపాధి అందించేందుకు హెచ్.సి.ఎల్. సంస్థ ముందుకు వచ్చిందని ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వి నియోగం చేసుకొనేలా అవగాహన కల్పించాలని ప్రిన్సిపాళ్లకు కలెక్టర్ సూచించారు. టెక్ బి ప్రోగ్రాంలో చేరి శిక్షణ పూర్తి చేసుకున్న వారికి ఉపాధి కల్పిస్తారని, ఇంటెర్న్ షిప్ కాలంలో రూ.10 వేలు స్టైఫండ్ కూడా అంద జేస్తారని తెలిపారు. ఉద్యోగంతో పాటు బిట్స్ పిలానీ, శాస్త్ర, అమిటీ యూనివర్శిటీల నుంచి డిగ్రీ కూడా అందజేయ నున్నారని కలెక్టర్ పేర్కొన్నారు. కుటుంబ ఆర్థిక స్థోమత తక్కువగా ఉన్నవారికి, త్వరగా ఉద్యోగం పొందాలనుకునే వారికి ఈ అవకాశం ప్రయోజకరంగా ఉంటుందని ఆమె అభిప్రాయ పడ్డారు. సమా వేశంలో ఆర్.ఐ.వో. మజ్జి సత్యనారాయణ, వివిధ ప్రయివేటు జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్ల తదితరులు పాల్గొన్నారు.

నందేడ వలస లో అన్న క్యాంటీన్ ప్రారంభం

పాచిపెంట - విశాలాంధ్ర : మండలంలో గల కే రంగ పంచాయతీ నంద ఏడవలస గిరిజన గ్రామంలో గల వారపు సంతలో బుధవారం అన్న క్యాంటీన్ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ప్రారంభించారు తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో ప్రతి పేదవాడికి ఐదు రూపాయలకే అన్న క్యాంటీన్ ద్వారా భోజనం అందించే విధంగా అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేశారని అన్నారు. దేశం పార్టీ మండల కార్యదర్శి కోరిపిల్లి సురేష్ ఆర్థిక సాయంతో మండలంలో కే రంగి పంచాయతీ నందేడవలస సంతలో బుధవారం అన్నా క్యాంటీన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల గిరిజన ప్రాంతాల్లో నివసిస్తున్న గిరిజనులు మైదాన ప్రాంతమైన నంద్యాడ వలస సంతలో అన్నా క్యాంటీన్ ఎంతోమంది గిరిజనులకు ఆకలి మంటలు తీరుస్తుందని ఆయన అన్నారు. అన్ని దానాల కంటే అన్నదానం గొప్పదని ఆయన అన్నారు. దేశం పార్టీ అయామ్ లో నియోజకవర్గ స్థాయిలో అన్నా క్యాంటీన్ ఐదు రూపాయలకు భోజనం పెట్టారని ఆయన అన్నారు .పాచిపెంట మండలంలో దేశం పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన పాచిపెంటలో కొన్నినెల లు క్రితం తమ పార్టీ నాయ కులు ప్రారంభించారని ఆయన అన్నారు. అదేవిధంగా మారు మూల గిరిజన గ్రామాలు గిరిజనులు సౌకర్యం కొరకు ఈ అన్నా క్యాంటీన్ ప్రతి బుధవారం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈరోజు సంతకు వచ్చిన గిరిజనలందరూ సంతృప్తికరంగా అన్న క్యాంటీన్లో ఉచితంగా భుజించారని ఆయన అన్నారు. నిరుపేదల ఆకలి తీర్చడమే దేశం పార్టీ దేయమని ఆయన తెలిపారు. ఈ సంతకు సుమారుగా 30 గిరిజన గ్రామాలు గిరిజనులు తమ నిత్యవసర సరుకులు కొనుగోలు చేసుకునేందుకు వస్తుంటారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సూర్యనారాయణ పాంచాలి సర్పంచ్ జి.యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

ఓబీసీ కోసం విజ్ఞప్తి

విశాలాంధ్ర - పాలకొండ : శిష్టకరణాలను ఓబీసీ జాబితాలో చేర్చాలని విజయనగరం పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్రశేఖర్‌ను విజయవాడలో జరిగిన బీసీ గర్జనలో, పాలకొండ ఓబీసీ సాధన సమితి కన్వీనర్ పాలకొండ 13వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ బాసూరు కాంతారావు కాంతారావు మర్యాదపూర్వకంగా కలిసి విజ్ఞప్తి చేశారు. అందుకు సానుకూలంగా స్పందించిన ఎంపీ చంద్రశేఖర్ ఇప్పటికే ఈ అంశం దృష్టిలో ఉందని, ఓబీసీలో చేర్చేందుకు కృషి చేస్తానన్నారు. ఎంపీని కలిసిన వారిలో పక్కి సాయి సంతోష్, తదితరులు ఉన్నారు.

పంచాయతీ కార్యదర్శులు లక్ష్యాలను చేరుకోవాలి ఎంపీడీవో అఖిబ్ జావేద్

విశాలాంధ్ర - పార్వతీపురం రూరల్ : పంచాయతీ కార్యదర్శులు లక్ష్యాలను చేరుకోవాలని ఎంపీడీవో అఖిబ్ జావేద్ అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు సమావేశాన్ని ఆయన నిర్వహించారు పంచాయతీల వారీగా సమీక్షను చేశారు ఈ సందర్భంగా ఎంపీడీవో అఖిబ్ జావేద్ మాట్లాడుతూ గ్రామాల్లో జరుగుతున్నన అభివృద్ధి పనులు రోడ్లు కాలువలు భవన నిర్మాణాలు తదితరివి సకాలంలో ఏ విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు అభివృద్ధి పనుల్లోలో ఎటువంటి సమస్యలున్న తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా పనిచేయాలని తెలిపారు మండలాన్ని ఆదర్శంగా పిలిచేందుకు పాటుపడాలని అన్నారు కృష్ణుడు పంచాయతీ సెక్రెటరీ జగన్ ధనంజయ్ నరేంద్ర స్వాతి లావణ్య లక్ష్మి తిరుపతిరావు కీర్తి భార్గవ్ అప్పలనాయుడు పకీరు మధు అబ్దుల్ భాష శ్రీలక్ష్మి భాస్కర్ రావు ధనలక్ష్మి సిమ్మమ్మ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేధించాలి : ఐటీడీఏ పీఓ విష్ణుచరణ్

విశాలాంధ్ర - సీతానగరం : విద్యార్థులు క్రమ శిక్షణతో చదువుకొని ఉన్నతలక్ష్యాలను ఛేదించాలని పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సి. విష్ణు చరణ్ అన్నారు. బుదవారం సాయత్రం జోగింపేట ప్రతిభా పాఠశాల (స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్) ను ప్రాజెక్టుఅధికారి ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థుల ప్రమాణాలను ఆయన పరిశీలించారు. విద్యాప్రమాణాలు మెరుగ్గా ఉండాలని ఆయన ఉద్బోధించారు. చదువుపట్ల ఏకాగ్రత ఉండాలని సూచించారు. ఏఅంశాల్లో వెనుకబడి ఉన్నామో గ్రహించి వాటిపై కొంతశ్రద్ధ పెట్టాలని, తద్వారాఅందులో సంశయాలు తొలగుతాయన్నారు. అప్పటికి సంశయాలు ఉంటే ఉపాధ్యాయుల వద్ద నివృత్తి చేసుకోవాలని కోరారు.తరగతుల్లో అంశాలవారీగా వెనుకబడిన విద్యార్థులను ఉపాధ్యాయులుగుర్తించి తగు తర్ఫీదు ఇవ్వాలన్నారు.తదుపరి కోర్సులు, ఇతర అవకాశాలుపట్ల విద్యార్థులకు మార్గదర్శకం చేయాలని ఆయన సూచించారు. విద్యార్థుల విద్యా ప్రమాణాలుపట్ల దృష్టిసారిస్తూనే, మెనూ అమలులో పక్కాగాఉండాలని ఆదేశించారు. నాణ్యమైనఆహారం, రక్షిత మంచినీరు సరఫరా ఉండాలని ఆయన స్పష్టంచేశారు. విద్యార్థుల ఆరోగ్యంపట్ల శ్రద్ధ వహించాలన్నారు. విద్యార్థుల హాజరు, స్టాఫ్ హాజరు పరిశీలించారు. మినీ ఆడిటోరియంను, డైనింగ్ హాలును, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. ఈసందర్భనలో ప్రిన్సిపాల్ పోల వెంకట నాయుడు పాల్గొన్నారు.

నేడు ఆపద మిత్ర శిక్షణా కార్యక్రమం

విశాలాంధ్ర - బెలగాం : ఆపద మిత్ర శిక్షణా కార్యక్రమాన్ని గురువారం పార్వతీపురంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా పంచాయతీ వనరుల కేంద్రం ప్రిన్సిపాల్, జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి డా.ఎం. అశోక్ కుమార్ తెలిపారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన జారీ చేశారు. పార్వతీపురం మన్యం జిల్లా ఆపద మిత్రలకు గురువారం ఉదయం 9 గంటల నుండి బెలగాం లూథరన్ చర్చి ప్రాంగణం రెవరెండ్ పాల్ మెమోరియల్ కమ్యూనిటీ హాల్ లో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. విపత్తులు సంభవించినపుడు ప్రాణ, ఆస్తి నష్టాలను, ఆరోగ్య సమస్యలు, ఉపాధి కోల్పోవడం వంటి సమస్యలను సమాజం ఎదుర్కొంటోందని వివరించారు. విపత్తులలో కలిగే నష్టాలు, బాధల నుండి నివారణకు, అండగా ఉండుటకు ఆపద మిత్రలను ఎంపిక చేసి శిక్షణ కల్పించడం జరుగుతుందని అన్నారు. గ్రామ వాలంటీర్లు, ఆశాలు, హెూం గార్డులు, నెహ్రూ యువ కేంద్రం వాలంటీర్లు తదితర వర్గాల నుంచి ఆపద మిత్రలను ఎంపిక చేయడం జరిగిందని చెప్పారు. శిక్షణా కార్యక్రమం 12 రోజుల పాటు సాగుతుందన్నారు.

పని ప్రదేశాలలో మహిళలపై వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : పని ప్రదేశాలలో మహిళలపై జరిగే వేదింపులను నిరోదించాలని జిల్లా మహిళా శిశుసంక్షేమ అధికారి జి. వరహాలు పిలుపు నిచ్చారు. బుధవారం బందలుప్పి, డికె పట్నం గ్రామాలలో పనిప్రదేశాలలో మహిళలపై లైంగిక వేదింపులు, నివారణ, నిషేదం, సంస్కరణలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో జిల్లా మహిళా శిశుసంక్షేమ అధికారి జి. వరహాలు మాట్లాడుతూ భారత రాజ్యాంగం లింగభేదం లేకుండా అందరికీ సమాన హక్కులు కల్పించిదని, పని ప్రదేశాలలో మహిళలను వేదించకూడదని, వారిపై వేదింపులకు పాల్పడితే చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. పని ప్రదేశాలలో మహిళలకు మౌళిక సదుపాయాలు కల్పించాలని, పురుషులతో పాటుగా స్త్రీలకు సమానవేతనం యివ్వాలని తెలిపారు. పనిప్రదేశాలలో మహిళలకు లైంగిక వేదింపులనుండి రక్షణ పొందేందుకు ప్రభుత్వం పనిప్రదేశాలలో వేదింపుల నిరోధక చట్టం తీసుకువచ్చిందని, ఎవరైనా మహిళలపై లైంగిక వేదింపులకు పాల్పడితే వెంటనే మహిళా శిశు సంక్షేమ అధికారులకు పిర్యాదు చేయాలన్నారు. వేదింపులు జరుగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు, నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈకార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమశాఖ ప్రోజెక్టు డైరెక్టర్లు, సూపర్ వైజర్లు, అంగన్వాడి వర్కర్లు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సీఐటీయూ జిల్లా మహాసభలను విజయవంతం చేయండి

విశాలాంధ్ర - కురుపాం : పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలో 13, 14వ తేదీన జరుగుతున్నటు వంటి సిఐటియు జిల్లా మహాసభలకు మండలంలో అన్ని సంఘాల సభ్యులు పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎ. మన్మధరావు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక కాంప్లెక్స్ వద్ద సిఐటియు మండల నాయకులు ఎం. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగినటు వంటి ఆశ ,వీఆర్ఏ అన్ని అవుట్ సోర్స్, కాంట్రాక్టు ఉద్యోగ సంఘాల అధ్యక్షులతో జరిగినటువంటి సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశ అంగన్వాడీ, ఎండిఎం, ఐకెపి తదితర స్కీం వర్కర్లతో గొడ్డు చాకిరి చేయించుకుంటున్న ప్రభుత్వం వారిని కార్మికులుగా మాత్రం గుర్తించడం లేదని స్కీం వర్కర్లు కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ ఉద్యోగులకు పంచాయతీ గ్రీన్ అంబాసిడర్లకు సచివాలయ సిబ్బంది ఉద్యోగ భద్రత లేకుండా కట్టు బానిసలుగా చేస్తున్నారని కార్మిక వర్గ విముక్తి కోసం పోరాటమే శరణమని జిల్లా మహాసభలకు సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు, కార్యదర్శులు వస్తున్నారని పెద్ద ఎత్తున సభ్యులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏ సంఘ జిల్లా అధ్యక్షుడు జి. ఈశ్వరరావు , సిఐటియు జిల్లా నాయకులు కోలక అవినాష్ , సిఐటియు శ్రామిక మహిళ సంఘాల జిల్లా కార్యదర్శి ఇందిరా , ఆశా వర్కర్ల మండల నాయకులు సరోజిని వివిధ యూనియన్ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

సూరమ్మపేట గుడౌన్‌ను తనిఖీ చేసిన అధికారుల బృందం

విశాలాంధ్ర - సీతానగరం : మండలంలోని సూరమ్మపేట గ్రామం వద్ద గల పౌర సరఫరాల అద్దె గుడౌన్ ను అధికారుల బృందం బుదవారం సాయంత్రం ఆకస్మికంగా జాయింట్ ఇన్స్పెక్షన్ చేశారు. ముందుగా గూడౌన్ లోగల స్టాక్ ను పరిశీలించారు. క్వాంటిటీ, క్వాలిటీని క్షుణ్ణంగా పరిశీలించి తనిఖీలు నిర్వహించారు. ఫిజికల్ వెరిఫికేషన్ నిర్వహించారు. ఈ తనిఖీలో స్పెషల్ డిప్యూటీ కలక్టర్ నారదముని, ఎఫ్ సి ఐ క్వాలిటీ మేనేజరు ఉమా మహేశ్వరి ఉన్నారు.